




నిత్య దినపత్రిక

# సూర్య

గుంటూరు పల్నాడు

www.suryaa.com

ఆదివారం 01 ఫిబ్రవరి 2026 - పేజీలు 11


# నేను ఇంత పెద్ద వయసులో అలా మాట్లాడకుండా ఉండాల్సింది

- అరెస్టు చేస్తామని బెదిరిస్తే భయపడేదే లేదు
- బూతులు మాట్లాడానన్న మనో వేదన నాలో ఉంది
- అంబటి రాంబాబు





వివాదానికి కారణమైన ఫ్లెక్సీ ముందు అంబడి రాంబాబు..



**గుంటూరు మేజర్ న్యూస్ :** ఇంత పెద్ద వయస్సులో తాను అలా మాట్లాడటం తప్పేనని, టీడీపీ కార్యకర్తల్ని తిట్టి ఉండాల్సింది కాదని వైసీపీ నేత అంబటి రాంబాబు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేత అంబటిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో తనపై వ్యక్తమవుతున్న విమర్శలపై అంబటి రాంబాబు స్పందించారు. తాను అలా మాట్లాడకుండా ఉండాల్సిందని అంబటి వ్యాఖ్యానించారు. నేను చంద్రబాబును బూతులు తిట్టలేదు. చంద్రబాబును తిట్టాల్సిన అవసరం లేదు. రాజకీయ విమర్శ చేస్తాను. కార్యకర్తలను మాత్రం తిట్టకుండా ఉండాల్సింది. నన్ను చంపే ప్రయత్నం చేశారు. కర్రలు పట్టుకొని తిరిగిన వాళ్లను, నన్ను తిట్టే వాళ్ళని పోలీసులు ఆపగలిగారా అని ప్రశ్నించారు. అరెస్టు చేస్తామని బెదిరిస్తే భయపడే ప్రసక్తే లేదు. అరెస్టుకు సిద్ధంగా ఉన్నాను. వాళ్ళు నన్ను తిట్టారు. నేను వాళ్లను తిట్టాను' అని అంబటి పేర్కొన్నారు. బూతులు మాట్లాడానన్న మనో వేదన నాలో ఉంది. అరెస్టుకు భయపడి నేను ఇలా మాట్లాడటం లేదు.

మిగతా 02

## అంబటి రాంబాబు అరెస్ట్

గుంటూరు కలెక్టర్ మేజర్ న్యూస్: వైసీపీ నేత అంబటి రాంబాబుని పోలీసులు అరెస్ట్ చేశారు. సీఎం చంద్రబాబుపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేశారని టీడీపీ నేతల ఫిర్యాదుతో నల్లపాడు పోలీసులు అంబటిని అరెస్ట్ చేశారు. తీవ్ర ఉద్రిక్తల నడుమ పోలీసులు ఆయన్ను వాహనం ఎక్కించి తరలించారు.



## విఐటియులో సందడి చేసిన శ్రీ చిదంబరం గారు చిత్ర బృందం

పెదకాకాని మేజర్ న్యూస్ : నూతన నటీనటులు వంశీ తుమ్మల, సంధ్య వశిష్ఠ జంటగా వినయ్ రత్నం దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం శ్రీ చిదంబరం గారు ఈ చిత్రం ఫిబ్రవరి 6న విడుదల

02 పేజీలో




## విజ్ఞాన్ బాల మహోత్సవ్‌లో సుమతీ శతకం సినిమా యూనిట్ సందడి

గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ : చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి రెండో ఎడిషన్ "విజ్ఞాన్ బాల మహోత్సవ్2కె26"లో భాగంగా

02 పేజీలో

## తిరుమల కల్తీ నెయ్యి లడ్డు పేరుతో భక్తుల విశ్వాసాలపై వైసీపీ పార్టీ నమ్మక ద్రోహం చేసింది

### గోదా పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ శుద్ధి చేసిన ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని కోటప్పకొండ రోడ్డు లో గల గోదా పద్మావతి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ శుద్ధి కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదల వాడ అరవింద్ బాబు

మిగతా 2 లో..

## నైపుణ్యాలే అసలైన సంపద

విశాఖపట్నంలోని వాల్తేరు డివిజన్ ఆఫ్ ఈస్ట్ కోస్ట్ రైల్వే డివిజనల్ ఫైనాన్స్ మేనేజర్ భవ్య వట్టికూటి

మిగతా 8 లో..

## నిర్దేశించిన లక్ష్యాల మేరకు పీఎంఎవై ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

**గుంటూరు, కలెక్టరేట్, మేజర్ న్యూస్:** జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఎవై) ఇళ్ల నిర్మాణాలు నిర్దేశించిన లక్ష్యాల మేరకు పూర్తి అయ్యేలా లబ్దిదారులకు అవగాహన కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు, గళ్లా మాధవి తో కలిసి ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇళ్ల నిర్మాణాలు,

2 లో





## రహదారి ప్రమాదాలు తీవ్రమైన సమస్యలకు దారి తీస్తుంది

**గుంటూరు, కలెక్టరేట్, మేజర్ న్యూస్:** దేశంలో రహదారి ప్రమాదాలు వలన తీవ్రమైన పబ్లిక్ హెల్త్ ఇష్యూ, పేదరికం , ప్రోడక్టవిటీ సమస్యలకు దారి తీస్తుందని, సురక్షితమైన ప్రయాణానికి రహదారి భద్రత నిబంధనలు వాహనదారులు పాటించాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా చేపట్టిన "శిక్షణతో భద్రత, సాంకేతికత ద్వారా పరివర్తన" కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా పెమ్మసాని చంద్రశేఖర్,

2 లో

# నేను ఇంత పెద్ద వయసులో అలా మాట్లాడకుండా ఉండాల్సింది

మొదటి పేజీ తరువాయి

ముందస్తు బెయిల్ కూడా తీసుకోను. చంద్రబాబు సంగతి తేలుస్తాను. లాయర్ గా ఉన్నాను. నాకు చట్టం తెలుసు నాకు. చంద్రబాబు, లోకేష్ అరెస్టు చేయమన్నారు.. పోలీసులు చేస్తున్నారు‘ అని అంబటి వ్యాఖ్యానించారు.

**టీడీపీ పెట్టిన ఫ్లెక్సీలు తీయమన్నందుకే రాద్ధాంతం చేస్తున్నారు..**

లడ్డూలో జంతువులు కొవ్వు కలిసిందని చంద్రబాబు అన్నారు. ఎలాంటి కల్తీ జరగలేదని సీబీఐ నివేదిక చెప్పింది. టీడీపీ మళ్లీ దుష్ప్రచారం చేస్తూ మళ్లీ ఫ్లెక్సీలు పెట్టింది. ఆ ఫ్లెక్సీలు తీసేయమని చెప్పా. నన్ను బూతులు తిడుతూ నానా హంగామా చేశారు. నన్ను తిట్టిన వారిని మాత్రమే తిట్టా. నేను చంద్రబాబున బూతులు తిట్టలేదు. నేను తిట్టి ఉండాల్సింది కాదు.. కానీ ఆవేశంలో తిట్టేశా.

**రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది...**

నన్ను తిట్టిన వాళ్లను తిట్టడం నా అంతరాత్మకు తప్పనిపించింది. కేసు పెట్టుకుంటే పెట్టుకోండి.. అరెస్ట్ చేస్తే చేసుకోండి. రాష్ట్రంలో పోలీసు రాజ్యాంగం నడుస్తోంది నేను అరెస్టుకు సిద్ధం. నాపై దాడికి యత్నించిన వారిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రెడ్బుక్కు నా కుక్క కూడా భయపడదు. నాపై దాడి చేస్తుంటే పోలీసులు మాత్రం చోద్యం చూస్తున్నారు. పోలీసులు సమక్షంలోనే టీడీపీ గూండాలు దాడికి యత్నించారు. ఏపీలో చట్టం లేదు.. రెడబుక్ పాలనే నడుస్తోంది‘ అని అంబటి రాంబాబు మండిపడ్డారు.

**మాజీ మంత్రి అంబటి రాంబాబుపై హత్యాయత్నం...**

ఆయన్ని హత్య చేసేందుకు టీడీపీ గూండాలు యత్నించారు. ఇంటిపై కర్రలు, రాడ్లతో దాడులు చేశారు. ఇంట్లో ఫర్నీచర్, కారును టీడీపీ గూండాలు ధ్వంసం చేశారు. ఎమ్మెల్యే గల్లా మాధవి ఆధ్వర్యంలో టీడీపీ గూండాలు రెచ్చిపోయారు. అంబటి ఇంట్లోకి దూసుకెళ్లిన టీడీపీ గూండాలు.. విధ్వంసం సృష్టించారు. పోలీసుల సమక్షంలోనే టీడీపీ గూండాలు రౌడీయిజం ప్రదర్శించారు.టీడీపీ గూండాల దాడిని అడ్డుకోకుండా పోలీసులు చోద్యం చూశారు. మైక్సెట్ ఏర్పాటు చేసి రెచ్చగొట్టే వ్యాఖ్యలతో పచ్చ గూండాలు అరాచకం సృష్టించారు. దాడులను అడ్డుకున్న పలువురు వైఎస్సార్సీపీ కార్యకర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. అంతకుముందు కూడా అంబటి రాంబాబు ఇంటి వద్ద ఉద్రిక్తత నెలకొంది. అంబటి ఇంట్లోకి పోలీసులు వెళ్లారు. ఎందుకు ఇంట్లోకి వచ్చారంటూ పోలీసులను అంబటి ప్రశ్నించగా.. నోటీసులు ఇవ్వడానికి వచ్చామంటూ తెలిపారు. ఏ నోటీసులు ఇస్తారో ఇవ్వండంటూ అంబటి రాంబాబు అన్నారు. దీంతో పోలీసులు మళ్లీ వస్తామంటూ చెప్పి వెళ్లిపోయారు. అంబటి నివాసానికి వైఎస్సార్సీపీ శ్రేణులు భారీగా చేరుకున్నారు. మరోవైపు, అంబటి ఇంటి వద్ద టీడీపీ మూకలు రెచ్చిపోయారు. బూతులు తిడుతూ టీడీపీ గూండాలు వీరంగం చేశారు. దాడి చేసేందుకు టీడీపీ గూండాలు యత్నించారు. టీడీపీ గూండాలను వైఎస్సార్సీపీ శ్రేణులు అడ్డుకున్నారు. తిరుమల లడ్డూ ప్రసాద విషయంలో కూటమి



ప్రెస్ మీట్ లో మాట్లాడుతున్న అంబటి రాంబాబు

ప్రభుత్వ విష ప్రచారం తప్పని సీబీఐ నివేదికతో తేలిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గోరంట్లలో పాప ప్రక్షాళన కార్యక్రమం నిర్వహించేందుకు మాజీ మంత్రి, గుంటూరు జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు అంబటి రాంబాబు బయల్దేరారు. అయితే.. గుంటూరు సెంటర్లో ఆయన్ని అడ్డుకున్న టీడీపీ గూండాలు.. దాడికి యత్నించారు. అయితే తృటిలో ఆయన ఆ దాడి నుంచి బయటపడ్డారు. అయితే దాడి సమయంలో కర్రలు, రాడ్లతో టీడీపీ కేడర్ హల్చల్ చేసింది.మరోవైపు ప్లాన్ ప్రకారమే తనపై దాడికి యత్నించారన్న అంబటి రాంబాబు.. ఇటు పోలీసుల తీరుపైనా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. “రాష్ట్రంలో చంద్రబాబు అరాచకాలు సృష్టిస్తున్నారు. కూటమి వేసిన ఫ్లెక్సీలకు పోలీసులు కాపలా కాయడం చూస్తుంటే.. అసలు పో వ్యవస్థ బతికే ఉందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి“ అని ఆవేదన వ్యక్తం చేశారు.

# తిరుమల కల్తీ నెయ్యి లడ్డు పేరుతో భక్తుల విశ్వాసాలపై వైసీపీ పార్టీ నమ్మక ద్రోహం చేసింది

మొదటి పేజీ తరువాయి

పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అత్యంత పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో (టీటీడీ) లడ్డు ప్రసాదం తయా రీలో జరిగిన కల్తీ వ్యవహారం కేవలం అక్రమం కాదని, అది భక్తుల విశ్వాసాలపై జరిగిన ఘోరమైన దాడి అని శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు తీవ్రంగా మండి పడ్డారు. ఈ మహా కుంభకోణం నిజమేనని, సుప్రీంకోర్టు నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) చేసిన విచారణలో స్పష్టంగా తేలిందని ఆయన తెలిపారు. తిరుపతి లడ్డు తయా రీలో వాడింది నెయ్యే కాదని, పాలు లేకుండా కేవలం పామ్ ఆయిల్కు రసాయనాలు కలిపిన ద్రవాన్ని ప్రసాదంగా మార్చి కోట్లాది మంది భక్తులకు పంపిణీ చేసిన దుర్మార్గం వెలుగులోకి వచ్చిందని అరవింద బాబు ఆరోపించారు. ఇది కేవలం ఆహార కల్తీ కాదు ఇది దేవుడి పేరుతో జరిగిన అత్యంత నీచమైన రాజకీయ దోపిడీ అని విమర్శించారు.

**68 లక్షల కిలోల కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలు తయారు చేశారు**

సిట్ దర్యాప్తు ప్రకారం సుమారు 68 లక్షల కిలోల కల్తీ నెయ్యిని వినియోగించి ఏకంగా 20 కోట్ల లడ్డు ప్రసాదాలను తయారు చేసి భక్తులకు పంపిణీ చేశారని ఆయన పేర్కొన్నారు. తిరుమల లడ్డు పవిత్రతను తుంగలో తొక్కుతూ, భక్తుల ఆరోగ్యంతో చెలగాటమాడిన ఈ చర్య క్షమించరాని నేరమని స్పష్టం చేశారు.

**రూ.250 కోట్ల దోపిడీ వైసీపీ పెద్దల జేబుల్లోనే సొమ్ము**

కల్తీ నెయ్యి కుంభకోణం వెనుక భారీ ఆర్థిక అక్ర మాలు దాగి ఉన్నాయని ఎమ్మెల్యే ఆరోపిం చారు. సుమారు రూ.250 కోట్ల ప్రజాధనం వైసీపీకి చెందిన పెద్దల ఖాతాల్లోకి వెళ్లి వారి జేబుల్లో పడిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. దేవుడి ప్రసాదం పేరుతో కోట్ల రూపాయలు దోచుకోవడం చరిత్రలో ఎప్పుడూ చూడలేదని మండిపడ్డారు. భక్తుల విశ్వాసాలపై రాజకీయ పెత్తనం తిరుమల లాంటి పవిత్ర క్షేత్రాన్ని కూడా రాజకీయ లాభాలకు వాడుకోవడం వైసీపీ పాలనకు నిదర్శనమని అరవింద బాబు ఘాటుగా విమర్శించారు. దేవుడిని కూడా వదలని దోపిడీ పాలన అని, భక్తుల భావో ద్వేగాలను, ఆధ్యాత్మిక విశ్వాసాలను తాకట్టు పెట్టి రాజకీయ



నాయకులు సంపదలు కూడ బెట్టారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**దోషులపై కఠిన చర్యలు తప్పనిసరి**

ఈ మహా కుంభకోణంలో పాల్గొన్న వారిని ఎవరినీ వదలకూడదని, ఎంత పెద్ద రాజకీయ నాయకులైనా సరే చట్టం ముందు నిలబెట్టాల్సిం దేనని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. తిరుమల పవిత్రతను తిరిగి కాపాడాలంటే ఈ కేసులో పూర్తి స్థాయి న్యాయం జరగాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వర రావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కపిలవాయి విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బరాయ గుప్తా, మన్నాన్ షరీఫ్, వాసిరెడ్డి రవీంద్ర, డాక్టర్ రాంప్రసాద్, చింతిరాల బాలు, గిద్దల వెంకటేశ్వ ర్లు, అత్తులూరి సుబ్బు, పొత్తూరు శివ ప్రసాద్, లావు రవి జె.వి.ఆర్, రామాంజనేయరెడ్డి, విశ్వామిత్ర వెంకీ, అట్లూరు కోటేశ్వరరావు, కనుమూరి లక్ష్మి, పాలడుగు రత్న కుమారి, మొగలిపువ్వు నాగలక్ష్మి, శారద, గుంటుపల్లి చందు, తదితరులు పాల్గొన్నారు.

# వివిఐటియులో సందడి చేసిన శ్రీ చిదంబరం గారు చిత్ర బృందం

మొదటి పేజీ తరువాయి

కానున్న నేపథ్యంలో చిత్ర ప్రచారంలో భాగంగా చిత్ర బృందం వివిఐటి విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. ఈ కార్యక్రమంలో హీరో వంశీ తుమ్మల హీరోయిన్ సంధ్యావశిష్ట, దర్శకుడు వినయ్ రత్నం, వివిఐటియు రిజిస్ట్రార్ డా॥ వై మల్లికార్జున రెడ్డి, ఇతర నటీనటులు పాల్గొన్నారు. దర్శకుడు వినయ్ రత్నం మాట్లాడుతూ ఈ చిత్రం యువతలో స్ఫూర్తిని నింపేలా సాగుతుందని అన్నారు. మనలోని లోపం మనకు బలం అవ్వాలని చెప్పే విధంగా ఈ చిత్రం రూపొందించబడిందని అన్నారు.

# విజ్ఞాన్ బాల మహోత్సవ్‌లో సుమతీ శతకం సినిమా యూనిట్ సందడి

మొదటి పేజీ తరువాయి

మొదటి రోజు “సుమతీ శతకం” సినిమా యూనిట్ సందడి చేసింది. సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా హీరో అమర్‌దీప్ చౌదరి, హీరోయిన్ సయిలిం చౌదరి, దర్శకుడు ఎం.ఎం. నాయుడు, నటుడు టేస్టీ తేజ ఈ మహోత్సవానికి హాజరై విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా స్టెప్పులు వేసి వేదికను కళకళలాడించారు. హీరో అమర్‌దీప్ చౌదరి మాట్లాడుతూ, “సుమతీ శతకం” సినిమా ఫిబ్రవరి 6న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందని తెలిపారు.

# రహదారి ప్రమాదాలు తీవ్రమైన సమస్యలకు దారి తీస్తుంది

మొదటి పేజీ తరువాయి

జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు, గల్లా మాధవి, రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు పాల్గొన్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశంలో ప్రతి సంవత్సరం 1.60 లక్షల మంది రహదారి ప్రమాదాల్లో చనిపోతున్నారని చెప్పారు. ఇది విమాన ప్రమాదాలు, భూకంపాలు, యుద్ధాలు జరిగినప్పుడు మరణించే వారి సంఖ్య కంటే ఎక్కువగా ఉంటుందన్నారు. ఇలా చనిపోయేవారిలో సగం మంది పైగా యువతే ఉంటున్నారని చెప్పారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రహదారి భద్రతా నిబంధనలు బాధ్యతగా పాటించటం ద్వారా అమూల్యమైన ప్రాణాలను కాపాడుకోవచ్చు అన్నారు. దేశంలో జరుగుతున్న రహదారి ప్రమాదాల్లో జాతీయ సంపద అయిన యువత ఎక్కువగా మరణించటం ఆందోళన కలిగిస్తుందన్నారు. బూర్గ రామాంజనేయులు మాట్లాడుతూ కుటుంబంలో తల్లిదండ్రులు, భార్య, పిల్లలపై ప్రేమ ఉన్నవారు ఖచ్చితంగా రహదారి భద్రత నిబంధనలు పాటిస్తారన్నారు. రహదారి ప్రమాదాల వలన మరణాల సంబంవించిన, క్షతగాత్రులైన కుటుంబసభ్యుల పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతుందన్నారు. రహదారి భద్రత నిబంధనలు పాటించాలని విద్యార్థులు కుటుంబ సభ్యులకు తెలియచేయాలన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, ఇతర పోటీలలో జిల్లాస్థాయిలో



ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయిలో విజేతలకు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, ఎమ్మెల్యేలు గల్లా మాధవి, బి. రామాంజనేయులు, బహుమతులను అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, అడిషనల్ ఎస్పీ రమణమూర్తి, జిల్లా ఉప రవాణా కమిషనర్ సీతారామిరెడ్డి, ఆర్ అండ్ బీ ఎస్ఈ శ్రీనివాసమూర్తి, జాతీయరహదారుల పీడీ పార్వతీశం, ఆర్డీవో శ్రీనివాసులు, ఆర్టీవో శ్రీహరి, ఎంవీఐలు, ఏఎంవీఐలు, డ్రైవర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యాల మేరకు పీఎంఎవై ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి

గుంటూరు ఛానల్ అభివృద్ధి, విస్తరణ పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి డా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో పీఎంఎవై 1.0 లో మంజూరు చేసిన ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. నిర్మాణాలు పూర్తి చేయటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అవసరమైన సహకారం పై వివరాలు అందిస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. గుంటూరు ఛానల్ విస్తరణ, అభివృద్ధి కి సంబంధించి మొదటి విడత లో సేకరించిన భూయజమానులకు పరిహారం నగదు వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రెండవ విడత గ్రామాల్లో భూసేకరణను వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, హౌసింగ్ పీడీ ప్రసాదు, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటరత్నం, జిల్లా రిజిస్ట్రార్ శైలజ, ఆర్డీవో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# సెల్‌ఫోన్లకు, డ్రగ్స్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలి

## ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** విద్యార్థులు సెల్ ఫోన్లకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి భవిష్యత్తుపై లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని శాసనసభ్యులు మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని రఘురాంనగర్లోని వైష్ణవి జూనియర్, డిగ్రీ కళాశాల వార్షికోత్సవం, ఫేర్ వెల్ వేడుకకు కన్నా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ. మంచి విద్యార్థులుగా పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యలో రాణించాలని ఆయన హితువు పలికారు ముఖ్య అతిధి ప్రగతి విద్యా సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ మక్కెన అచ్చయ్య మాట్లాడుతూ సమర్థవంతులైన వ్యక్తుల చేతుల్లో ప్రగతి విద్యాసంస్థను పెట్టడం జరిగిందని మొట్టమొదటి మొదటి సంవత్సరంలోనే ఊహించని విద్యార్థులను కళాశాలలో చేర్చుకున్నారని అన్నారు. పాండవులైన ఈ డైరెక్టర్లు కళాశాల తెలుపుకునేందుకు చేసిన కృషి అభినందనీ యమన్నారు. ఈ సందర్భంగా కళాశాల వెబ్ సైట్ ను కన్నా లక్ష్మీనారాయణ స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. డైరెక్టర్ శ్రీనివాసచారి సభకు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ షరీఫ్, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ షకీలా శ్రీధర్, నరసరావుపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యెల్లినేడి రామస్వామి, డైరెక్టర్లు మాచిబట్టు సుబ్బరాజు, ఉప్పు సోమేశ్వరరావు, దేగల శ్రీనివాసరావు, కళాశాల లెక్చరర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఫీల్డ్ ట్రిప్ కి బయలుదేరి వెళ్లిన బాలికోన్నత పాఠశాల విద్యార్థునులు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల గ్రామంలోని బాలికోన్నత పాఠశాల విద్యార్థునులు ఫీల్డ్ ట్రిప్‌కి బయలుదేరి వెళ్లినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ శోభా దేవి తెలిపారు. ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా పాఠశాల లోని 45 మంది విద్యార్థు నులు కుమార్ పంప్స్ ఇండస్ట్రీని సందర్శించినట్లు పాఠశాల హెచ్ఎం శోభా దేవి తెలిపారు.

## పలు వార్డుల్లో అవ్వ తాతలకు పెన్షన్లు


# అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని పలు వార్డుల్లో శనివారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, డి ఆర్ డి ఎ ప్రాజెక్టు డైరెక్టర్ ఝాన్సీ రాణి, పాల్గొని లబ్ధిదారులకు నేరుగా పెన్షన్లు అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సూర్యుడు ఉదయించక ముందే పెన్షన్ పంపిణీ ప్రక్రియ ప్రారంభం కావడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శ నమని అన్నారు. సచివాలయ వ్యవస్థలోని ఉద్యోగుల సమిష్టి కృషితో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టి ప్రతి నెలా పథకం అమలు చేస్తోందని తెలిపారు. గతంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో వాలంటీర్ల ద్వారా పెన్షన్ల పంపిణీ జరిగేదని, అయితే ప్రస్తుతం సచివాల య ఉద్యోగుల ద్వారానే ప్రతి నెల మొదటి రోజు నే నూరు శాతం పెన్షన్లను పంపిణీ చేస్తున్నామని స్పష్టం చేశారు. దీనివల్ల పారదర్శక తతో పాటు లబ్ధిదారులకు సకాలంలో సహాయం అందుతోం దని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఆర్థిక భద్రత పొందుతున్నారని, పేదల సంక్షే మమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసి రెడ్డి రవి, మన్నాన్ షరీఫ్, మాబు, రావేళ్ళ పెద్ద నాగేశ్వరావు, గుత్త అంకమ్మ చౌదరి, నాగూర్, పొత్తూరి శివ ప్రసాద్, లావు రవి, కనుమూరి లక్ష్మి,, వెలుగు ఏ పి ఎమ్ భరత్, తదితరులు పాల్గొన్నారు.

# దర్శి మున్సిపల్ కమిషనర్ ఇంట్లో ఏసీబీ తనిఖీలు

## – రాష్ట్ర వ్యాప్తంగా అవినీతి అధికారుల ఇళ్లపై వరుస దాడులు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఏసీబీ దాడులు పెంచింది. వరుసగా అవినీతి అధికా రుల భరతం పడుతోంది. ఇటీవల ఆదాయానికి మించి ఆస్తుల ఫిర్యాదు లతో వరుస దాడులు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో ఆరు ప్రత్యేక బృందాలుగా విడి పోయి సోదలు నిర్వహిస్తున్న ఏసీబీ తనిఖీలు. తాజాగా ప్రకాశం జిల్లా దర్శి మున్సిపల్ కమిషన ర్ మహేశ్వరరావు ఆదాయానికి మించిన ఆస్తు లు కలిగి ఉన్నారన్న ఫిర్యాదులతో అధికారులు రంగంలోకి దిగారు. శనివారం ఉదయం నుంచి నరసరావుపేట లోని సాయినగర్ లో ఉన్న మహేశ్వర రావు నివాసం, దర్శి, గుంటూరు, వినుకొండ, సత్తెనపల్లి వంటి ఐదు. ప్రధాన ప్రాంతాల్లో ఏకకాలంలో నిర్వ హిస్తుండటం సంచలనం రేపుతోంది. మున్సిపల్ కమిషనర్ ఆయన భారీగా అక్రమ ఆస్తులు వెనకేశారన్న పక్కా సమాచారంతో అధికారులు రంగంలోకి దిగారు. ఇంట్లోని విలువైన పత్రాలు, బ్యాంక్ లాకర్లు, బంగారం, ఇతర స్థిరాస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లను ఏసీబీ బృందాలు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాయి. సాయంత్రం వరకు ఈ సోదాలు కొనసాగే అవకాశం ఉందని, పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని. అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఉద్యోగుల గుండెలలో రైల్ పరిగెస్తున్న ఏసీబీ అధికారులు కొద్దిరోజులుగా వరుస దాడులతో ఏసీబీ హడలెత్తి స్తోంది. ఉన్నతాధికారులు కూడా పట్టుబడటం కలకలం రేపుతోంది. ఇటీవలే నరసరా వుపేట డీఆర్ ఓ మురళీ రూ.3 లక్షల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అదేవిధంగా శ్రీకాకుళం సబ్ ట్రెజరీ ఆఫీసర్ ను వలవేసి పట్టుకున్నారు. రెండు రోజుల కిందట కూడా విజయనగరం జిల్లాలో హోం గార్డు ఇంటిపై దాడి చేసి తనిఖీలు నిర్వహించారు. ఆయన ఇంట్లో సుమారు రూ.20 కోట్ల ఆస్తులు ఉన్నట్లు గుర్తించి నివ్వెరపో యారు. నిన్న కూడా వివిధ జిల్లాల్లో పలువురు అవినీతి అధికారుల ఇళ్లల్లో సోదాలు నిర్వహించారు. ఇవాళ దర్శి కమిషనర్ మహేశ్వరరావు ఇంటిపై దాడి చేయటంతో ఉద్యోగస్తులు హడలి పోతున్నారు.

# ఆర్.వి.ఆర్, జె.సి. కళాశాల విద్యార్థుల అద్భుత ఆవిష్కరణ

## “స్మార్ట్ వాయిస్ కంట్రోల్డ్ వీల్ చైర్”కు జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి

**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్:** తమ కళాశాల విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన “స్మార్ట్ వాయిస్ కంట్రోల్డ్ వీల్ చైర్” జాతీయ స్థాయి వైజ్ఞానిక పోటీల్లో ప్రథమ బహుమతిని సాధించి, సమాజానికి ఉపయోగపడే వినూత్న ఆవిష్కరణలకు ఆర్.వి.ఆర్ & జె.సి. కళాశాల కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోండటం కళాశాలకే గర్వకారణమని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో శారీరక వికలాంగులు మరియు వృద్ధుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఇంటర్నెట్ సదుపాయం అవసరం లేకుండా కేవలం మనిషి గొంతు ఆదేశాలతో పనిచేసే స్మార్ట్ వాయిస్ కంట్రోల్డ్ వీల్ చైర్ (ప్రొటోటైప్) విద్యార్థులు ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణకు ప్రథమ స్థానం దక్కడంతో పాటు రూ.25,000 నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను శనివారం నాడు కళాశాల సిబ్బంది అభినందించారు. దేశ ప్రగతిలో నూతన ఆవిష్కరణలే కీలకంగా మారిన ఈ పోటీ యుగంలో తమ కళాశాల విద్యార్థులు సమాజానికి మేలు చేసే సాంకేతిక పరిష్కారాలతో ముందుకు సాగడం గర్వకారణమని కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎమ్. భార్గవ్ నాగ తేజ, కె.



సాయి చైతన్య, తృతీయ సంవత్సరం చదువుతున్న పి. శేఖర్, ఐ.ఓ.టి విభాగంలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న యెన్. అఖిల్ శివ చౌదరి, ఈ నలుగురు విద్యార్థులు రూపొందించిన వీల్ చైర్ ఎటువంటి వై-ఫై లేదా మొబైల్ డేటా అవసరం లేకుండా పనిచేస్తుందని తెలిపారు. ‘ముందుకు’, ‘వెనుకకు’, ‘ఎడమ’, ‘కుడి’ వంటి సాధారణ మాటల ద్వారా వీల్ చైర్‌ను నియంత్రించవచ్చని, అడ్డంకులను గుర్తించే సెన్సార్లతో ప్రమాదాలను నివారించే సాంకేతికతను ఇందులో పొందుపరిచారని వివరించారు. అంతేకాకుండా వినియోగదారుని భద్రతను దృష్టిలో ఉంచుకుని అత్యవసర పరిస్థితుల్లో వైద్య సమాచారం సంబంధిత వ్యక్తులకు ఫోన్ ద్వారా అలెర్ట్ రూపంలో చేరే విధంగా రూపొందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ అండ్ ఆర్ & డీ డైరెక్టర్ డా. కె. రవీంద్ర, డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు, ఐ ఓ టి విభాగాధిపతి డా.నాగ మల్లేశ్వర రావు , మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా.డి.వి.వి.కృష్ణ ప్రసాద్, మెంటార్ డా. ఆలపర్తి ముద్దు తదితరులు కలరు.

## ముటుకూరు ఎస్సీ కాలనీలో మరియకుమారి మృతికి

# వైఎస్ఆర్సీపీ నేతల నివాళులు

**దుర్గి మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా, దుర్గి మండలం పరిధిలోని ముటుకూరు గ్రామ ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న వైఎస్ఆర్సీపీ అభిమాని, కార్యకర్త బంకా నవీన్ కుమార్ భార్య మరియకుమారి (29) శుక్రవారం ఉదయం మృతి చెందారు. ఆమె అకాల మృతి స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ నేపథ్యంలో శనివారం ముటుకూరు వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు రామిశెట్టి బాబురావు, తోటకూర నాగేశ్వరావు, పసుపులేటి వెంకట్రామయ్య స్థానిక ఎస్సీ కాలనీ నాయకులతో కలిసి మరియకుమారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన వారు, మట్టి ఖర్చుల నిమిత్తం రూ.6,000 ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, మరియకుమారి మృతి ఎంతో బాధాకరమని పేర్కొన్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ముటుకూరు వైఎస్ఆర్సీపీ పార్టీ సీనియర్ నాయకులు, ఎస్సీ కాలనీ వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# నేతన్నకు బాసటగా కూటమి ప్రభుత్వం

**- చేనేతకు ఉత్త విద్యుత్ పథకం హామీ అమలుకు ముఖ్యమంత్రి ప్రకటన - చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే కన్నా**



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** చేనేత వృత్తికి బాసటగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం ఉచిత విద్యుత్తు సదుపాయాన్ని విస్తరించేలా చర్యలు చేపట్టింది. కూటమి అధికారంలోకి వస్తే చేనేత కుటుంబాలకు 200 యూనిట్ల విద్యుత్తు ఉచితంగా ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో చేనేత సంఘాల ఆధ్వర్యంలో శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. శనివారం పట్టణంలోని రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు జరిగిన ఈ కార్యక్రమంలో కన్నా మాట్లాడుతూ.. ఏప్రిల్ 1 నుంచి నేతన్నలకు ఉచిత విద్యుత్ అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటన పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గానికి 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందుతుందన్నారు.మగ్గం వాడే నేతన్నలకు నెలకు రూ.720లు, ఏడాదికి రూ.8,640లు,మరమగ్గం చేనేతలకు నెలకు రూ.1800లు, ఏడాదికి రూ.21,600లు లబ్ధి చేకూరుతుందన్నారు. నేతన్నలకు ఆర్థిక భరోసా కల్పనే కూటమి లక్ష్యమన్నారు. పథకం అమలులో భాగంగా ఏడాదికి రూ.85 కోట్ల మేర ప్రభుత్వ ఖజానాపై భారం పడనున్నట్లు తెలిపారు. గత ఎన్నికలకు ముందు చంద్రబాబునాయుడు, నారా లోకేశ్ ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, కూటమి ప్రభుత్వం హామీలను నెరవేర్చుతోందన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ పార్టీ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి,తెదేపా నరసరావుపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరరావు,మున్సిపల్ మాజీ చైర్మన్ ఎల్లినేడి రామస్వామి, పలువురు కౌన్సిలర్లు చేనేత సంఘాల నాయకులు, కూటమి అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు ఉన్నారు.

## ఎస్సీ, ఎస్టీ (పీంఏ) యాక్ట్ కేసులలో బాధితులకు
# సత్వరమే న్యాయ సహాయం అందించాలి



**గుంటూరు, కలెక్టరేట్, మేజర్ న్యూస్:** జిల్లాలో ఎస్సీ, ఎస్టీ (పీంఏ) యాక్ట్ కేసులలో బాధితులకు నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం సత్వరమే సహాయం, న్యాయం అందించేలా అధికారులు బాధ్యత గా విధులు నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ అధ్యక్షతన జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ (పీఓఏ) యాక్ట్, మాన్యువల్ స్కావెంజర్ రిహబిలేషన్ యాక్ట్, దేవదాసి(ప్రొహిబిషన్ ఆఫ్ డెడికేషన్ యాక్ట్ 1988) కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ (పీఓఏ) యాక్ట్ కింద నమోదైన కేసుల పురోగతి , ఇతర అంశాలపై అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. కమిటీ లో నాన్ అఫీషియల్ సభ్యులు తెలిపిన అంశాలపైన చర్చించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ (పీంఏ) యాక్ట్ కేసులలో బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసు శాఖ నిందితులపై చట్ట ప్రకారం కేసులు నమోదు, సకాలంలో చార్జిషీట్లు వేయాలన్నారు. కేసులకు సంబంధించిన బాధితుల కుల ధ్రువీకరణ పత్రాలు రెవిన్యూ శాఖ విచారణ పూర్తి చేసి వెంటనే అందించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు ప్రకారం బాధితులకు పరిహారం, ఉద్యోగం, స్థలాలు మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణాల్లో, గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ పరికరాలతో పాటు, వైద్య శిబిరాలను నిర్వహించాలన్నారు. సమావేశంలో చర్చించిన అన్ని అంశాలు , సభ్యులు తెలియజేసిన అంశాల పైన పూర్తి వివరాలను తదుపరి జరిగే సమావేశం నాటికి అందించాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, అడిషనల్ ఎస్పీ రమణమూర్తి, నాన్ - అఫిషియల్ సభ్యులు మూడవత్ శ్రీను నాయక్, సిహెచ్ విజయ్ కుమార్, పారి ఏసురత్నం, కంతేటి బ్రహ్మయ్య, టి మోహన్ గాంధీ, జీ అశ్విని కుమార్ , కె సునీల్ కుమార్, రెడ్డి రమణమ్మ, మాతంగి హేమలత, ఎన్ ప్రశాంతి, ఎన్జీవో సంస్థ సభ్యులు ఎం అనురాధ, సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు చెన్నయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చంద్రముని, సీపిడిసిఎల్ గుంటూరు సర్కిల్ ఈఈ నాగేశ్వరరావు, అడిషనల్ డీఎంహెచ్ఓ డా. శ్రావణ్ బాబు, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఇన్ చార్జి ఏడి దుర్గా బాయి, డీపీఓ సాయి కుమార్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మి, ఆర్ అండ్ బీ డిప్యూటీ ఎస్ఈ హజరతయ్య, డిఇఓ సలీం భాషా, డీఎస్పీలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ చేయాలి

**- ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు**

**మంగళగిరి, మేజర్ న్యూస్:** ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ చేయాలని ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శనివారం నగరంలోని టిడ్కో గృహ సముదాయ సమీపంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆపరేషన్) నూతన కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్యతో కలసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఏడిఈ సురేష్ బాబుతో పాటు పలువురు అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## రహదారి భద్రత నిబంధనలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలి



**గుంటూరు, కలెక్టరేట్, మేజర్ న్యూస్:** జిల్లాలో రహదారి ప్రమాదాలు నివారించేందుకు ప్రజలకు రహదారి భద్రత నిబంధనలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని మినిశంకరన్ హాలులో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ అధ్యక్షతన జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశంలో జరిగింది. ఈ సందర్భంగా సమావేశం ఎజెండా అంశాలపై జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మంగళగిరి , తాడేపల్లి పరిధిలో జాతీయ రహదారిపై వర్షం నీరు నిల్వ ఉండకుండా అవసరమైన డ్రైన్లు నిర్మాణానికి జాతీయ రహదారులు, ఆర్ అండ్ బీ శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ, రాష్ట్ర, గ్రామీణ, పట్టణ రహదారులపై జాయింట్ యాక్షన్ కమిటీ గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ రహదారి పై ద్విచక్ర, త్రిచక్ర వాహనాలు సర్వీస్ రోడ్ల మాత్రమే ప్రయాణించేలా రవాణా పోలీస్ శాఖ అధికారులు నిరంతరం తనిఖీ నిర్వహించాలన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు కేంద్ర ప్రభుత్వం క్షతగాత్రులకు ప్రైవేటు ట్రామా సెంటర్లోనూ నగదు రహిత చికిత్స అందిస్తుందని వాహనదారులకు అవగాహన కల్పించాలన్నారు. రహదారి ప్రమాదాలను విశ్లేషించి, కారణాలు తెలుసుకునేందుకు రూపొందించిన ఐ- ఆర్ఏడీ యాప్‌లో అన్ని శాఖలు వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, జిల్లా ఉప రవాణా కమిషనర్ సీతారామిరెడ్డి, ఆర్ అండ్ బీ ఎస్ఈ శ్రీనివాస మూర్తి, జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ పార్వతీశం, డీఈఓ సలీం భాషా, అడిషనల్ డీఎంహెచ్ఓ శ్రావణబాబు, ఆర్టీసీ ఆర్ఎం. డి.సామ్రాజ్యం, పంచాయతీ రాజ్ ఎస్ఈ శ్రీనివాసులు, ఎన్జీవో సుదీక్షణ ఫౌండేషన్ ప్రతినిధి ఆర్. రాజకుమారి, మున్సిపల్ , పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిబందనలు ప్రకారమే నిర్మాణాలు జరగాలి

**- నగర కమిషనర్ కె.మయూర్ అశోక్**



**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** గుంటూరు నగరంలో నిర్దేశిత నిబందనలు ప్రకారమే నిర్మాణాలు జరగాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. శనివారం ఆర్టీసి కాలనీలో డెవలప్మెంట్ పర్మిషన్ మేనేజ్మెంట్ సిస్టం (డిపిఎంఎస్)లో దరఖాస్తుదారు భవన నిర్మాణాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించి, తదుపరి చర్యలపై పట్టణ ప్రణాళిక అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో డిపిఎంఎస్ ద్వారా అందే 500 స్క్వేర్ మీటర్ల పైబడిన భవనాలతో పాటు, ర్యాండమ్ గా ఇతర దరఖాస్తులను కూడా ఆకస్మిక తనిఖీలు చేస్తామని తెలిపారు. నిర్దేశిత ప్రభుత్వ అనుమతులను నిర్మాణ దశలోనే పాటించేలా పట్టణ ప్రణాళిక అధికారులు పర్యవేక్షణ చేయాలని, కేవలం నోటీసులు ఇవ్వడం కాకుండా నిబందనలు పాటించని వాటిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏ ఒక్క దరఖాస్తు డీమ్డ్ అప్రూవ్ కావడానికి వీలు లేదని, నిర్దేశిత 15 పని దినాల్లో పరిశీలించి, ఏమైనా షార్ట్ ఫాల్స్ ఉంటే నోటీసులు ఇచ్చి సరి చేసుకునేలా చూడాలన్నారు. అలాగే ఫీజుల చెల్లింపు, ఓపెన్ స్పేస్, సెట్ బ్యాక్ లు, గ్రీనరీకి తగిన స్థలం కేటాయింపులను ప్లాన్ ప్రకారం ఉండేలా పర్యవేక్షణ చేయాల్సిన భాధ్యత సంబందిత ప్లానింగ్ కార్యదర్శి, టిపిఎస్ లదేనన్నారు. ఎల్ఆర్ఎస్ గడువును ప్రభుత్వం పొడిగించినందున ఎల్టీపీలకు, బిల్డర్ లకు అవగాహన కల్గించాలని సిటి ప్లానర్ ని ఆదేశించారు. గడువు అనంతరం ఆయా వెంచర్లపై తీసుకునే చర్యలను కూడా వివరించాలన్నారు. పర్యటనలో సిపి రాంబాబు, ఏసిపి రెహ్మాన్, ప్రజారోగ్య, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## శివశంకర్ అభినందనీయుడు

**డాక్టర్ కత్తెర సురేష్ కుమార్**



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** ఉద్యోగ బాధ్యతలను అంకితభవంతో నిర్వహించి మంచి పేరు తెచ్చుకున్న మన్నవ శివశంకర్ అభినందనీయుడని హార్వెస్ట్ ఇండియా అధినేత తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ పేర్కొన్నారు. జడ్పిలో డ్రైవర్ గా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన శివశంకర్ కు శనివారం జరిగిన అభినందన వీడ్కోలు సభలో సురేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. డ్రైవర్ ఉద్యోగం అంటే ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాల్సిన వృత్తి అని తెలిపారు .ఆ బాధ్యతలను చక్కగా నిర్వహించి ఎటువంటి మచ్చ లేకుండా విరమణ చేయటం అభినందనీయమన్నారు. సీఈవో వి .జ్యోతి బస్, డిప్యూటీ సీఈవో సిహెచ్ కృష్ణ ఎకౌంట్స్ ఆఫీసర్ సభాధ్యక్షుడు పుల్లగూర శామ్యూల్ పాల్ తదితరులు మాట్లాడుతూ 40 ఏళ్ల పాటు జిల్లా పరిషత్ లో డ్రైవర్ గా పనిచేసి ఎటువంటి వివాదాలు మచ్చలేకుండా ఉద్యోగ విరమణ చేయడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా శివ శంకర్ రావు, శివకుమారి దంపతులను ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘ నాయకుడు కూచిపూడి మోహన్ రావు, మహిళా మహిళా నాయకురాలు భారతి,తోట ఉషాదేవి, ఏ వో లు సూపరిండెంట్లు ఉద్యోగులు రత్నబాబు, పూర్ణ చంద్ర రెడ్డి ,తన్నీరు శ్రీనివాసరావు సుబ్బారావు, పాపారావు ,నాయక్ రత్న కుమార్, ప్రశాంతి, గురవయ్య వీరయ్య తదితరులు ప్రసంగించారు.

## గౌరవప్రదమైన జీవనానికి ఎన్టీఆర్ భరోసా

**- పల్నాడు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు**



**ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ :** వృద్ధులు, బలహీనులు, వితంతువులు, వికలాంగుల కష్టాలను తగ్గించడానికి, గౌరవప్రదమైన జీవితాన్ని పొందేందుకు ఎన్టీఆర్ సామాజిక భరోసా దోహదపడుతోందని పల్నాడు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, ముప్పాళ్ళ మండల ప్రత్యేక అధికారి బి శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని గొల్లపాడు గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎస్టీ కాలనీలో ముందుగా పింఛన్లను పంపిణీ చేశారు. ఇంటింటికి తిరిగి లబ్ధిదారుల అడిగి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు భక్తుల నాగేశ్వరరావు, ఎంపిడిఓ రత్నం, ఏపీవో ఏడుకొండలు, రావెళ్ళ మధుబాబు, గోపు గుండయ్య, గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## చిలువూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**బిదుగ్గిరాల మండల పరిధిలోని చిలువూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ షేక్ జబీన్, సర్పంచ్ చిలువూరు మాణిక్యం, డిప్యూటీ ఎంపీడీవో కే జవహర్లాల్ నెహ్రూ, పంచాయతీ కార్యదర్శి ఎం శరత్, చిలువూరు ఏసు పాదం , పి సత్యనారాయణ , చిలువూరు. శేషగిరి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొని పంపిణీ చేశారు.

## నందివెలుగులో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**తెనాలి, మేజర్ న్యూస్ :** మండలం లోని నందివెలుగు గ్రామంలో పొలంబడి కార్యక్రమం శనివారం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి సుధీర్ బాబు మాట్లాడుతూ విత్తన శుద్ధి అనేది నాటే ముందు విత్తనాలకు శిలీంద్రనాశకాలు, కీటకనాశకాలు లేదా జీవన ఎరువులను పట్టించే ప్రక్రియ అన్నారు. ఇది తెగుళ్లు, పురుగుల నుండి విత్తనాలను రక్షించి, మొలక శాతం పెంచి, వేరు వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా అధిక దిగుబడికి, తక్కువ పెట్టుబడికి సహాయపడుతుందన్నారు. పురుగు నివారణ చర్యలను వివరించారు. కార్యక్రమంలో లో ఏ ఈ ఓ మురళి, వి ఏ ఏ లావణ్య, రైతులు పాల్గొన్నారు.

## చంద్రబాబు స్వార్థ రాజకీయాలకు హిందువుల మనోభావాలు బలి



**తాడికొండ మేజర్ న్యూస్:** చంద్రబాబు నాయుడు స్వార్థ రాజకీయాలకు హిందువుల మనోభావాలను బలి చేశాడని, అధికారం వచ్చిన అనంతరం కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామి లడ్డూల్లో జంతువు కొవ్వును కలిపారని అసత్య ప్రచారంతో హిందువులు మనోభావాలు దెబ్బతీశారని తాడికొండ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ గుంటూరు నగర మేయర్ వనమా బాల వజ్రా బాబు (డైమండ్ బాబు )అన్నారు. శనివారం నాడు వైసిపి పార్టీ తలపెట్టిన పరిహార పూజలు తాడికొండలోని రామాలయం నందు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం స్వార్థ రాజకీయాల కొరకు కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామి లడ్డు పై కూడా రాజకీయాలు చేసి, సుప్రీంకోర్టు ద్వారా మొట్టికాయలు వేయించుకున్నారని,ఇటువంటి సమయంలో చంద్రబాబు నాయుడుకు,పవన్ కళ్యాణ్ కు, సద్బుద్ధులు ప్రసాదించాలని ఉద్దేశంతో నేడు పరిహార పూజలు నిర్వహించామని ఆయన తెలియజేశారు. ఈ పూజలతో నైనా చంద్రబాబు నాయుడుకి పవన్ కళ్యాణ్ కి కూటమి కార్యకర్తలకి సద్బుద్ధి ప్రసాదించాలని ఆ భగవంతుని కోరుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల ముంగిటకే ఎన్టీఆర్ భరోసా
### స్వయంగా పెన్షన్లు పంపిణీ చేసిన చీఫ్ విప్ జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్:** అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. ఈపూరు మండలం, ఇనుమెళ్ల గ్రామ ఎస్సీ కాలనీలో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా‘ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్ళిన జీవీ , వారికి పెన్షన్ ను అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.గతంలో కంటే పెంచిన పెన్షన్ మొత్తాన్ని అందుకున్న వృద్ధులు, వితంతువులు మరియు దివ్యాంగులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, చీఫ్ విప్ కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కొలకలూరులో మట్టినమూనాల సేకరణ

**తెనాలి, మేజర్ న్యూస్ :** మండలం లోని కొలకలూరు గ్రామములో జాతీయ



ప్రకృతి వ్యవసాయ మిషన్ లో భాగముగా గుంటూరు జిల్లాలో ప్రకృతి వ్యవసాయం లోఉన్న 80 గ్రామాలకు అదనంగా 76 గ్రామాలు కొత్తగా ప్రకృతి వ్యవ సాయం గ్రామాలుగా గుర్తింపు కావడం జరిగింది. ఎంపిక కాబడిన గ్రామాల నుంచి 125 రైతుల నమోదు కార్యక్రమం, మట్టినమునాల సేకరణ శనివారం నిర్వహించారు. కొలకలూరులో కార్యక్రమంలో ఇంచార్జ్ ఏ డి ఎ ఆర్ విజయ బాబు, మండల వ్యవసాయ అధికారి కె సుధీర్ బాబు, ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి మట్టి నమూనాల సేకరణలో పాల్గొన్నారు. మట్టినమూనా సేకరణ పద్దతులపై, సాయిల్ హెల్త్ కార్డు యాప్ పై శిక్షణను ప్రయోగాత్మకంగా శిక్షణ ఇచ్చారు. కార్యక్రమం లో ఏ ఈ ఓ మురళి, వి ఏ ఏ నాగరాజు, హోగ్లా శుభోదయ రైతులు , ప్రకృతి వ్యవసాయ సీఆర్పీ రేణుకా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మరియు రైతుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసాతో సామాజిక భద్రత
## ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కన్నా





**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం సామాజిక భద్రతకు భరోసాగా నిలుస్తోందని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం మండల పరిధిలోని కొందరిపూడి గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ముఖ్యంగా వృద్దులు, దివ్యాంగులు నిరుపేద వితంతు మహిళలు, హిజ్రాలు, కిడ్నీ వ్యాధి గ్రస్తులు మొదలైన వారికి ఆర్థిక చేయూత నిస్తుందన్నారు .లబ్ధిదారులకు ప్రభుత్వం నెలకు ఒక రూ. 3 వేల మొత్తాన్ని పింఛన్ రూపంలో ఇంటి వద్దనే చెల్లిస్తుందన్నారు.ఆర్థిక స్వతంత్రతకు దోహదం చేస్తుందన్నారు. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం కావడంతో ఓ రోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేపట్టిందన్నారు. గ్రామంలో 20లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించబోతున్న సీసీ డ్రైన్స్ కు శంకుస్థాపన చేశారు. ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామంలో 884 మందికి పింఛన్లు పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు.కార్యక్రమంలో ఎంపీపీ యలవర్తిపాటు జై బూన్ బి, నరసరావుపేట పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి కుంభ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# దేవుడిని కూడా రాజకీయాలలో వాడడం ఒక్క కూటమి ప్రభుత్వానికే సాధ్యం - అంబటి మురళీకృష్ణ



**పొన్నూరు, మేజర్ న్యూస్ :** కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని కూడా రాజకీయాలకు వాడుకోవటం ఒక్క చంద్రబాబు ప్రభుత్వానికే సాధ్యం అని పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. పొన్నూరు పట్టణంలోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలోని వెంకటేశ్వర స్వామి సన్నిధిలో పూజచేసిన అనంతరం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ... తిరుపతి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి నేతలు చేసిన నీచమైన విషప్రచారం పూర్తిగా అసత్యమని కోర్టుకు సమర్పించిన చార్జీషీట్లో స్పష్టం చేయడం జరిగిందన్నారు. లడ్డు నాల్గు నమూనాలను హర్యానాలోని కేంద్ర కౌన్సిల్ ఫర్ అగ్రికల్చర్ రీసెర్చ్ సెంటర్ ఆధీనంలోకి నేషనల్ డైరీ రీసెర్చ్ సెంటర్ వారు ట్రైగ్లిజరైడ్స్ టెస్టులు జరిపి కొలెస్ట్రాల్ లేకపోవడంతో జంతువుల కొవ్వు లేదని తేల్చి చెప్పారు అన్నారు. ఈ విషయాన్ని కోర్టుకు అఫిడవిట్ ద్వారా సిబిఐ నివేదించడం జరిగిందన్నారు. నిజాలు తెలిసినప్పటికీ కూటమి ప్రభుత్వం ఇంకా అసత్య ప్రచారాలతో భక్తుల మనోభావాలను గాయపరుస్తున్నారని. ఇకనైనా శ్రీ వెంకటేశ్వర స్వామి పై కూటమి ప్రభుత్వం చేస్తున్నటువంటి అసత్య ప్రచారాన్ని ప్రజలందరూ గమనించాలని కోరారు. ఇకనైనా అసత్య ప్రేలాపనలు మానుకోవాలని లేదంటే శ్రీ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆగ్రహానికి చంద్రబాబు ప్రభుత్వం గురి కాగలరని హితవు పలికారు. గత సంవత్సం ఈ లడ్డూ విషయం పై ఇలాగే పూజాకార్యక్రమాలు జరిపినప్పుడు స్థానిక శాసనసభ్యుడు ధూళిపాళ్ల నరేంద్ర ప్రమేయంతో తనపైన వైసీపీ కార్యకర్తల పైన అక్రమ కేసు ను బనాయించడం కూటమి ప్రభుత్వ స్థానిక శాసనసభసభ్యుని దివాళకోరు తనమని వ్యాఖ్యానించారు. కోర్టు తీర్పుపై రాష్ట్ర వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ను శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మాజీ మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు రుద్రపాటి. ఆదిశేషులు బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు. పలగాని రమేష్, పలు అనుబంధ విభాగాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంఎఎం కాలేజీ ఆఫ్ ఫార్మసీ ఫ్రెషర్స్ డే వేడుకలు







**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట స్థానిక ఎంఎఎం కాలేజీ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. ప్రసాదరావు అధ్యక్షత న ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ ఎం.ఆర్. శేషగిరిరావు ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. డా. అట్లూరి శాంతి శ్రీనివాస రెడ్డి, ఎఎం రెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ నుండి విచ్చేసి నూతన విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగం చేశా రు. ఈ సందర్భంగా డా. అట్లూరి శాంతి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులు భవిష్యత్తులో వైద్య రంగంలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యార్థి దశలోనే క్రమశిక్షణ, కష్టపడి చదవడం, నైతిక విలువలను అలవరచు కుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని సూచించారు. కళాశాల చైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు మాట్లా డుతూ కాలేజీ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సమగ్ర వ్యక్తిత్వ వికాసం అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృ తిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని కళాశాల ఖ్యాతిని మరింత పెంచాలని ఆకాంక్షించారు.ప్రిన్సిపాల్ డా.ఎం.ప్రసాదరావు మాట్లాడుతూ కళాశాలలో చేరిన నూతన విద్యార్థులను హృదయపూర్వకంగా స్వాగతిం చారు. సీనియర్ విద్యార్థులు జూనియర్లకు మార్గదర్శకులుగా నిలవాలని, పరస్పర గౌరవంతో కలిసి ముందుకు సాగాలని సూచించారు. విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఫ్రెషర్స్ డే వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, గీతాలు, స్కిట్లు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకు న్నాయి. నూతన విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య సజావుగా సాగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, సీనియర్ మరియు జూనియర్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. చివరగా నిర్వాహకులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## తిరుముడి ధరించిన తిరుపతమ్మ స్వాములు



శివాలయం లో తిరుముడి ధరించిన తిరుపతమ్మ స్వాములు

**దాచేపల్లి, మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణం లో శ్రీ తిరుపతమ్మ అమ్మవారి మాలధారణ ధరించిన స్వాములు శనివారం తిరుముడి ధరించి పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దగ్గరకు తరలి వెళ్లారు.ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ సమేత గోపయ్య స్వామి వార్ల మహా కళ్యాణం సందర్భంగా 49 రోజులు మాల ధరించిన స్వాములు పట్టణంలోని శివాలయం లో తిరుముడులు ధరించి ఆదివారం జరిగే అమ్మవారి కళ్యాణోత్సవం సందర్భంగా తిరుముడులు అమ్మవారికి సమర్పిస్తారని తిరుపతమ్మ అమ్మవారి మాలధారణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు అన్నం సైదులు గురుస్వామి తెలిపారు.దాచేపల్లి పట్టణం తో పాటు మండలంలోని పలు గ్రామాల్లో అధిక సంఖ్యలో మాలధారణ ధరించిన స్వాములు అందరూ తిరుముడులు అమ్మవారి మహా కళ్యాణానికి తరలి వెళ్ళి అమ్మవారికి తిరుముడులు సమర్పించుకొని అమ్మవారి అనుగ్రహం పొందుతారని సైదులు గురుస్వామి తెలిపారు.

# ఇనుమెళ్ల లో పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన చీఫ్ విప్ జీవీ




**వినుకొండ మేజర్ న్యూస్ :** పశువుల ఆరోగ్యంపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పశుసంపద అభివృద్ధి ద్వారానే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. శనివారం ఈపూరు మండలం ఇనుమెళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని జీవీ ప్రారంభించారు. పశువులకు అవసరమైన ఉచిత మందులను పంపిణీ చేయడంతో పాటు, పశువైద్య శిబిరాలకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. పాడి రైతులకు పశువుల వ్యాధి నిరోధకత కోసం అవసరమైన మందులను, విటమిన్ టానిక్కులను స్వయంగా అందజేశారు. పశువైద్య సేవలపై గ్రామస్థులకు అవగాహన కల్పించేలా రూపొందించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పశువైద్యశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పించాలి : ఎమ్మెల్సీ అప్పిరెడ్డి



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** విద్యార్థులకు చదువుతో పాటుగా క్రమశిక్షణ నేర్పించాలని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి కోరారు. గుంటూరు శివారు అంకిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చావలి సరోజిని పదవి విరమణ కార్యక్రమం లో అప్పి రెడ్డి పాల్గొని ప్రసంగించారు. పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తున్న కమిటీ సభ్యులు, గ్రామస్తులకు ఆయన అభినందనలు తెలిపారు. ఆలోచనలలో అంకితభావం, పారదర్శకత, నిబద్ధత ఉంటే నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి దాతలు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ముందుకు రావాలని,, అప్పుడే విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు చాలా సులువు అవుతుంది అని విశ్రాంత వ్యాయామ అధ్యాపకుడు మున్నంగి సంజీవరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో రామచంద్ర రావు, రిటైర్డ్ అధ్యాపకుడు వీర గంగాధర రెడ్డి, కమిటీ సభ్యులు కుర్రి సాంబి రెడ్డి, పుల్లారెడ్డి, ఈదా వెంకటేశ్వర రెడ్డి, వజ్రాల వెంకటేశ్వర రెడ్డి, విద్యార్థులు పదవీవిరమణ చేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు చావలి సరోజిని ఘనంగా సన్మానించారు.

# సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి పై చర్యలు తీసుకోవాలి



**గుంటూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబటి రాంబాబు శనివారం చేసిన వ్యాఖ్యలను భారతీయ జనతా పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు పై స్థాయి నుండి కిందిస్థాయి వరకు కూడా.. గత మూడు నెలల నుండి రాష్ట్రంలో ఏదో ఒకరకంగా అరాచకం సృష్టించాలని ఒక పద్ధతి ప్రకారం గొడవలు సృష్టిస్తున్నారు. అంబటి రాంబాబు ఒక చెత్త లీడర్ అంబటి రాంబాబు సంస్కారం లేని ఒక ఎదవ ఇలాంటి వాడిని కూటమి పార్టీ కార్యకర్తలు అందరూ తగిన బుద్ధి చెప్పాలని ఇలాంటి ఒక ఎదవకి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 420 పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం సిగ్గుచేటు అంబటి రాంబాబు పై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి దర్శనపు శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

# గుంటూరులో హైటెన్షన్... అంబటి వ్యాఖ్యలపై టీడీపీ ఫైర్

**గుంటూరు మేజర్ న్యూస్ :** సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేత అంబటి రాంబాబుపై టీడీపీ నేతలు, కార్యకర్తలు కన్నెర్రజేశారు. తక్షణమే క్షమాపణలు చెప్పాలని.. లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై.. వైసీపీ కీలక నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా దుమారం రేపుతున్నాయి. అంబటి రాంబాబు వెంటనే సీఎం చంద్రబాబుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ టీడీపీ అభిమానులు ఆందోళన చేపట్టారు. సీఎం చంద్రబాబు పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ టీడీపీ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు గుంటూరు పోలీసులు కేసు నమోదు చేశారు.



## కఠిన శిక్ష పడాల్సిందే

అంబటి రాంబాబుపై మంత్రి అనగాని సత్యప్రసాద్ ఫైర్ అయ్యారు. అంబటి రాంబాబు వీధి రౌడీ కంటే దారుణంగా మాట్లాడారని, అంబటి లాంటి వ్యక్తులు సమాజానికి చీడ పురుగులని ధ్వజమెత్తారు. చంద్రబాబును దారుణంగా దూషించిన అంబటికి కఠిన శిక్ష పడాల్సిందేనన్నారు. దిగజారి బూతులు మాట్లాడడం వైసీపీ నేతలకు అలవాటని మంత్రి అనగాని మండిపడ్డారు.

## దిష్టిబొమ్మ దహనం

వయసుకి.. పదవికి గౌరవం ఇవ్వలేని స్థాయికి దిగజారిపోవడమేనా అంబటి రాంబాబు నేర్చుకున్న రాజకీయం అంటూ ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ధ్వజమెత్తారు. నర్సీపట్నంలో అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దహనం చేశారు. చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుపై అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యల్ని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తీవ్రంగా ఖండించారు. వైసీపీ నేతలు నోళ్లు అదుపులో పెట్టుకోకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, తెలుగు భాషపై అదుపుతప్పి, బూతులు మాట్లాడే వారిపై కొత్త చట్టం తేవాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు.

## వైసీపీ నాయకులు రాజకీయాలకు అనర్హులు

సీఎం చంద్రబాబుపై అంబటి వ్యాఖ్యలను మంత్రి సవిత ఖండించారు. చంద్రబాబు మాతృమూర్తిని దూషించడం క్షమించరాని నేరమని, తక్షణమే అంబటి రాంబాబును అరెస్టు చేయాలన్నారు. వైసీపీ నాయకులు రౌడీల్లా చెలరేగిపోతున్నారని.. జగన్, వైసీపీ నాయకులు రాజకీయాలకు అనర్హులని మంత్రి పేర్కొన్నారు. తక్షణమే వైసీపీని ఎన్నికల సంఘం బ్యాన్ చేయాలని వ్యాఖ్యానించారు.

## అచ్చోసిన ఆంబోతుల్లా అసత్యాలు

పశువులు కూడా సిగ్గుపడేలా.. అంబటి రాంబాబు బరితెగించి మాట్లాడారని మాజీ మంత్రి దేవినేని ఉమ ఫైర్ అయ్యారు. ఆయన మాటలు క్షమించరానివని అన్నారు. చేసిన పాపానికి సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి.. అచ్చోసిన ఆంబోతుల్లా అసత్యాలు ప్రచారం చేస్తారా ? అని మండిపడ్డారు. హద్దూఅదుపూ లేకుండా బూతులతో నాయకులను కించపరుస్తూ మాట్లాడిన మాటలు సభ్యసమాజం సహించకూడదన్నారు. రాజకీయాలు దిగజారిపోయాయి అనడానికి అంబటి మాటలే నిదర్శనమని మండిపడ్డారు. ఇటువంటి బూతుల పంచాంగం భవిష్యత్తులో ఎవరూ మాట్లాడకుండా సుమోటోగా కేసు నమోదు చేసి.. శిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేశారు.

# మహిళా సాధికారతకు కృషి చేస్తున్న కోవిడ్ ఫైటర్స్ : డి.ఎస్.పి. అబ్దుల్ అజీజ్

**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో గత 6 సంవత్సరాలుగా బహుముఖ సేవలతో కోవిడ్ ఫైటర్స్ ప్రజాభిమానాన్ని చూరగొనిందని, 123 మంది మహిళలకు టైలరింగ్ శిక్షణా తరగతులు నిర్వహించి, వారికి ఉచితంగా కుట్టు మిషన్లు అందించడం ద్వారా మహిళా సాధికారతకు దోహదపడుతున్న కోవిడ్ ఫైటర్స్ బృందం అభినందనీయులని గుంటూరు తూర్పు డిఎస్పి అబ్దుల్ అజీజ్ కొనియాడారు. ఈనెల 31వ తేదీ గుంటూరులోని హోటల్ శుభం కాన్ఫరెన్స్ హాలులో మహిళా సాధికారత పై జరిగిన సదస్సుకు డిఎస్పి అబ్దుల్ అజీజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

ది గుంటూరు కోవిడ్ ఫైటర్స్ చారిటబుల్ ట్రస్ట్ కోవిడ్ భయానక వాతావరణంలోనే 2800 మందికి అంతిమ సంస్కారాలు నిర్వహించారని, మీ శుభకార్యాన్ని పుణ్యకార్యంగా మార్చుకోండి అనే పిలుపు ద్వారా సేకరించిన ఆహారంతో దాదాపు 11 లక్షల మంది ఆకలిని తీర్చారని తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ గుంటూరులో పేద రోగులకు, క్షతగాత్రులకు ఉచిత ఆంబులెన్స్ సౌకర్యాన్ని అందించడానికి దాతలు ముందుకొచ్చి 10 లక్షల రూపాయలతో ఆంబులెన్స్ సౌకర్యాన్ని కోవిడ్ ఫైటర్స్ కు అందించగలిగామని, నేడు టైలరింగ్ శిక్షణా తరగతుల నిర్వహణ కోసం గుంటూరు నగర దాతలు ముందుకు వచ్చి తోడ్పాటును అందించగలిగితే పేద మహిళలకు సాధికారతతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. కోవిడ్ ఫైటర్స్ అందిస్తున్న మానవీయమైన సేవలను గుర్తించి, సంపూర్ణ తోడ్పాటును అందించాలని సేవా తత్పరులను కోరారు. జవహర్ స్కూల్ వ్యవస్థాపకురాలు అస్రా హుస్సేన్ ప్రసంగిస్తూ చిరుప్రాయంలోనే సేవా గుణాన్ని పెంపొందించా లనే లక్ష్యంతో తమ పాఠశాల బాలబాలికలు విరాళాల రూపంలో సేకరించిన లక్షా 50 వేల రూపాయలను కోవిడ్ ఫైటర్స్ కు అందజేయడం ఆనందదాయకంగా ఉందన్నారు.

భవిష్యత్తు కార్యక్రమాలకు తమ తోడ్పాటును ఇదే విధంగా కొనసాగిస్తామని వాగ్దానం చేశారు. సామాజిక సేవకులు షేక్ బషీర్ అహ్మద్ ప్రసంగిస్తూ 11 మహిళలతో కలిసి 43 మంది ముస్లిం యువత ఒక




బృందంగా ఏర్పడి, గత 6 సంవత్సరాలుగా బహుముఖ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ గుంటూరు నగర ప్రజల అభిమానాన్ని చూరగొనడం ఆనందదాయకమన్నారు. కోవిడ్ ఫైటర్స్ వ్యవస్థాపకులు పఠాన్ అల్లా బక్షు ప్రసంగిస్తూ అనాథ శవాలను గుర్తించి, వారికి గౌరవంగా అంతిమ సంస్కారాలు నిర్వహించడం సంతృప్తిని కలిగిస్తుందని, ఎంతో మంది అభాగ్యులు, వృద్ధులు, మానసిక వికలాంగులకు సేవలందించడంలో కోవిడ్ ఫైటర్స్ వాలంటీర్స్ దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న 33 మంది మహిళలకు సర్టిఫికెట్లు, మెమెంటోలు అందించి ఘనంగా సత్కరించారు గత సంవత్సర కాలంగా మహిళలకు ఉచితంగా శిక్షణ అందిస్తున్న ట్రైనర్ షేక్ ఆయాషా ను అతిథులు ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. ఆత్మవిశ్వాసం ప్రతిబింబించే విధంగా శిక్షణ పొందిన మహిళలు కుట్టిన దుస్తుల ఎగ్జిబిషన్ పలువురిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో నేస్తం వ్యవస్థాపకులు జలీల్ అహ్మద్, బ్రైట్ హారిజన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మొహిద్దీన్, రుద్ర చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సుభాని, రేట్ పేయర్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి నారాయణరెడ్డి, సమాచార హక్కు చట్ట కార్యకర్త సీఎం బాజీ, డా॥ ఫరుఖ్, జన చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. ధనుంజయ రెడ్డి, బీసీ జన మహాసభ అధ్యక్షులు ఉగ్గం సాంబశివరావు, కోవిడ్ ఫైటర్స్ నేతలు పఠాన్ ముజీబ్, పఠాన్ హుస్సేన్, టోపీ బాబు తదితరులు ప్రసంగించారు.

# వివిఐటీయులో 5జి నెట్ వర్క్, కెరీర్ అవకాశాలు పై సదస్సు

**పెదకాకాని మేజర్ న్యూస్ :** వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్శిటిలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఐఈటిఈ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు "5జి నెట్ వర్క్, కెరీర్ అవకాశాల పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా బెంగళూరుకు చెందిన నానోసెల్ నెట్ వర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ బి. దేవదాస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బి. దేవదాస్ విద్యార్థులకు 5జి నెట్ వర్క్, ఆధునిక వైర్లెస్ కమ్యూనికేషన్ సాంకేతికత, కెరీర్ అవకాశాలపై వివరించారు. 5జి నెట్ వర్క్ గరిష్ట డేటా వేగం తక్కువ జాప్యంతో సేవలు అందిస్తుందని తెలిపారు. 4జితో పోలిస్తే గణనీయమైన వేగవంతమైన డౌన్లోడ్ అప్లోడ్ అందిస్తుందని వివరించారు. స్మార్ట్ సిటీ, ఐఓటి, పారిశ్రామిక ఆటోమేషన్, టెలీ మెడిసిన్, అడ్వాన్స్ మీడియా రంగాలలో 5జి వినియోగం అధికంగా ఉందని పేర్కొన్నారు. 5జి నెట్వర్క్ ఇంజనీరింగ్ నందు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, సైబర్ సెక్యూరిటీలలో నిపుణులకు అధిక డిమాండ్ ఉందని పరిశ్రమల అవకాశాలకు తగ్గట్టు విద్యార్థులు సన్నద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిఐటీయూ రిజిస్ట్రార్ డావ వై. మల్లికార్జునరెడ్డి, ఈ.సి. ఈ విభాగాధిపతి డా॥ ఎమ్.వై. భానుమూర్తి, ప్లేస్మెంట్ డైరెక్టర్ ఏ. వెంకటేష్, ప్లేస్మెంట్ బృందం పాల్గొన్నారు.



# నైపుణ్యాలే అసలైన సంపద

**- విశాఖపట్నంలోని వాల్తేరు డివిజన్ ఆఫ్ ఈస్ట్ కోస్ట్ రైల్వే డివిజనల్ ఫైనాన్స్ మేనేజర్ భవ్య వట్టికూటి**

**- ప్రతి ఆట ఒక పాఠమే : విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు**



**గుంటూరు మేజర్ న్యూస్:** మెడల్ గెలిచామా, ఓడిపోయామా అన్నదే ముఖ్యం కాదని, పోటీల్లో పాల్గొనడం ద్వారా నేర్చుకునే అనుభవం, పొందే నైపుణ్యాలే అసలైన సంపదని విశాఖపట్నంలోని వాల్తేరు డివిజన్ ఆఫ్ ఈస్ట్ కోస్ట్ రైల్వే డివిజనల్ ఫైనాన్స్ మేనేజర్ భవ్య వట్టికూటి (ఐఆర్ఎంఎస్) అన్నారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో చిన్నారుల కోసం నిర్వహిస్తున్న రెండో ఎడిషన్ రాష్ట్రస్థాయి బాల మహోత్సవ్ కార్యక్రమాన్ని శనివారం అట్టహాసంగా ప్రారంభించారు. రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన విద్యార్థులు ముందుగా "విజ్ఞాన్ బాల మహోత్సవ్2కే26"లో మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశాఖపట్నంలోని వాల్తేరు డివిజన్ ఆఫ్ ఈస్ట్ కోస్ట్ రైల్వే డివిజనల్ ఫైనాన్స్ మేనేజర్ భవ్య వట్టికూటి (ఐఆర్ఎంఎస్) మాట్లాడుతూ తాను విజ్ఞాన్‌లో చదువుతున్న రోజుల్లోనే సివిల్స్ సాధించాలనే కల తన మనసులో మొదలైందని, దానికి అనుగుణంగా నిరంతరం శ్రమించి పదేళ్ల తర్వాత ఆ లక్ష్యాన్ని చేరుకున్నానని తెలిపారు.

**ప్రతి ఆట ఒక పాఠమే : విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు**

ప్రతి ఆట ఒక పాఠమే. గెలుపును ఆనందంగా స్వీకరించాలి, ఓటమినీ ఒక విలువైన పాఠంగా భావించాలని విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. విజ్ఞాన్స్ వర్సిటీ సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి మాట్లాడుతూ బాల మహోత్సవ్ లాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో పోటీ స్ఫూర్తి పాటు స్నేహ భావం కూడా పెంపొందాలనేది మా ఉద్దేశమని తెలిపారు. జీవితంలో కష్టపడి పనిచేయడంతో పాటు బాగా కృషి చేసిన వారే ఉన్నత స్థానాలను అధిరోహిస్తారని వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ అన్నారు. రాష్ట్ర స్థాయి విజ్ఞాన్ బాల మహోత్సవ్‌లో భాగంగా నిర్వహిస్తున్న పోటీల్లో విద్యార్థులు నువ్వా నేనా అన్నట్లు పోటీపడుతున్నారు. కార్యక్రమంలో విశాఖపట్నంలోని వాల్తేరు డివిజన్ ఆఫ్ ఈస్ట్ కోస్ట్ రైల్వే డివిజనల్ ఫైనాన్స్ మేనేజర్ భవ్య వట్టికూటి (ఐఆర్ఎంఎస్), విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, విజ్ఞాన్స్ వర్సిటీ సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోగంటి శివయ్య హైస్కూల్ సందర్శించిన ఇంచార్జ్ డీఎం అండ్ హెచ్వో

**- 3 న జరగనున్న కార్యక్రమ ఏర్పాట్ల పరిశీలన**



**తెనాలి, మేజర్ న్యూస్ :** పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమ ఏర్పాట్లను ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రావణ బాబు శనివారం పరిశీలించారు. మంగళవారం చెంచుపేట కోగంటి శివయ్య మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ చేయనున్నారు. కార్యక్రమం ఏర్పాట్లను ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అమర్తలూరి శ్రావణ్ బాబు, డిపిఎం డాక్టర్ బి శివరామ ప్రసాద్ తదితరులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారెడ్డి తో కలిసి పరిశీలించారు. రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పలువురు పాల్గొననున్న ఈ కార్యక్రమానికి సంబంధించి చేయవలసిన ఏర్పాట్లను సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అమర్తలూరి శ్రావణ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర ఆహార పౌరసరఫరాల వినియోగదారుల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు రాష్ట్ర జిల్లా వైద్య శాఖ అధికారులు పాల్గొననున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ షేక్ ఇస్మాయిల్, ఆరోగ్యవిస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, ఆప్తాల్మిక్ ఆఫీసర్లు ఎం ఆశీర్వాదం, వి.యల్ వినోద్ బాబు , అప్పారావు, ఏఎన్ఎం కే. సువార్త వాణి, ఆశా వర్కర్ నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన మిట్టపల్లి మిరాకిల్ -2026



**యడ్లపాడు, మేజర్ న్యూస్:** మండలపరిధిలోని బోయపాలెం శివారు , తుమ్మలపాలెం గ్రామం లోని శ్రీ మిట్టపల్లి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో నేషనల్ లెవెల్ టెక్నికల్ అండ్ అండ్ స్పోర్ట్స్ మీట్,మిట్టపల్లిస్ మిరాకిల్ వేడుకలు ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ గోపి కృష్ణ మాట్లాడుతూ వివిధ జిల్లాల లోని 70 కళాశాలల నుండి 900 మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు పోస్టర్ ప్రెజెంటేషన్,టెక్నికల్ ఈవెంట్స్ మరియు కబడ్డీ, ఖో-ఖో, టెన్నికాయిట్, వాలీ బాల్, త్రో బాల్ ఆటల పోటీలలో పాల్గొన్నారు అని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ శ్రీ మిట్టపల్లి కోటేశ్వర రావు మాట్లాడుతూ ఈ వేడుకలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల సెక్రటరీ శ్రీ ఎం.బి.వి సత్యనారాయణ మరియు వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఎం. కిశోర్ కుమార్ మరియు మిట్టపల్లి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ రావు గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు రెండు లక్షల రూపాయలకు పైగా క్యాష్ ప్రైజ్, మెమొంటోస్, సర్టిఫికెట్స్ మరియు ట్రోఫీలను బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మిట్టపల్లి మిరాకిల్ కోఆర్డినేటర్ ఎం. వి పవన్, కళాశాల ఏవో శ్రీనివాస్, పీడీ వెంకటేష్ , కో -కోఆర్డినేటర్స్, వివిధ విభాగాధి పతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియుఎన్ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ జి. రాజ్ కుమార్ , ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేశారు.





## వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి డాక్టర్లని వెంటనే కేటాయించాలని డాక్టర్ ప్రసన్న కు వినతి పత్రం



**వినుకొండ మేజర్ న్యూస్:** శనివారం ఒక ఫంక్షన్ నిమిత్తం వినుకొండ ప్రభుత్వాసుపత్రికి అతిధిగా విచ్చేసిన జిల్లా వైద్య అధికారికి వినకొండ ప్రభుత్వ ఆసుపత్రి లో డాక్టర్లు లేక ప్రజలు ఏ విధంగా ఇబ్బంది పడుతున్నారు అనే విషయాన్ని జిల్లా వైద్య అధికారికి వినుకొండ పట్టణ సిపిఐ కార్యదర్శి ఉలవలపూడి రాము వివరిస్తూ వినుకొండ చుట్టుపక్కల 30 40 కిలోమీటర్ల నుండి అదేవిధంగా వినుకొండ పట్టణంలో నివసిస్తున్న పేద ప్రజలకి ప్రైవేటు వైద్యం ఖరీదువటంతో ప్రభుత్వ ఆసుపత్రి తప్ప వేరే గత్యంతరం లేదు అలాంటి హాస్పిటల్ లో డాక్టర్ లు 9 మంది డాక్టర్లు ఉండవలసి ఉంది కేవలం ఇద్దరు డాక్టర్లు ఒక డ్రాయింగ్ ఆఫీసర్ డిప్యూటేషన్ మీద మాత్రమే ఉన్నారు రోజు 300 నుండి 400 వరకు పేద ప్రజలు ఈ ఆసుపత్రిలో వైద్యం కోసం వస్తారని డాక్టర్లు లేకపోవడంతో ఉన్న ఒకరిద్దరు డాక్టర్లపై పని భారం ఎక్కువై వారిని చూడలేకపోతున్నారని వెంటనే వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి పర్మినెంట్ డాక్టర్లని కేటాయించాలని ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని. రాము జిల్లా వైద్యాధికారి కి వివరించారు కలిసిన బృందంలో సిపిఐ వినుకొండ పట్టణ సహాయ కార్యదర్శి కొండ్రముట్ల సుభాని పట్టణ కమిటీ మెంబర్ నర్రా వెంకటరత్నం దుర్గారెడ్డి ఉగ్గు రామంజి తదితరులు ఉన్నారు ఉలవలపూడి రాము భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ వినుకొండ పట్టణ కార్యదర్శి 9490017947.

## వ్యర్థాలు రోడ్లపై ఉండరాదు

**- మున్సిపల్ కమీషనర్ అప్పలనాయుడు**



**తెనాలి, మేజర్ న్యూస్ :** రోడ్లపై వ్యర్థాలు కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమీషనర్ జెఆర్ అప్పలనాయుడు హెచ్చరించారు. పట్టణంలోని 30వ వార్డులో శనివారం ఆయన పర్యటించారు. జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వాహణ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అలాగే కంపోస్టు యార్డును పరిశీలించారు. కొబ్బరిపీచు తయారీ యూనిట్ నిర్వాహణ పై ఆరా తీశారు. ముందుగా ఆయన ఆ ప్రాంతాల్లో సామాజిక పింఛన్లను ఇంటింటికి వెళ్ళి పంపిణీ చేశారు. ఆయన వెంట ఆర్వో రాంప్రసాద్, పలువురు మున్సిపల్ ఉద్యోగులు ఉన్నారు.


## గీతాంజలి స్కూల్ నందు భిన్నత్వంలో ఏకత్వం



**వినుకొండ మేజర్ న్యూస్:** స్థానిక గీతాంజలి స్కూల్స్ నందు భిన్నత్వంలో ఏకత్వంను విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ తేళ్ళ కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థులు రకరకాల ఆచారాలతో వ్యవహారాలతో వస్తూ ఉంటారని వారికి ఏది మంచో ఏది చెడో తెలియదని కాబట్టి ఈనాటి కార్యక్రమం ద్వారా ప్రతి మానవుడు ఒకటే అని ఎటువంటి ఆచారాలు ఉన్న అందరూ సమానమని తెలియజేప్పే సదుద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఏ ఒక్కరు కూడా ఎదుటివారిని కించపరచకుండా సాటి మానవుడిగా చూస్తూ ముందుకు సాగాలని మనసులో ఉన్న అసమానత భావాలను వదిలివేయాలని పిలుపునిచ్చారు. మానవులంతా ఒకటే అని మనమందరం భారతమాత ముద్దు బిడ్డలం అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పొలాల్లోని మోటర్ల విద్యుత్ వైర్ల చోరీ





**ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ :** పంటలకు నీటి తడులందించేందుకు పొలాల్లోని బోర్లుకు అమర్చిన విద్యుత్ సబ్ మెర్సిబుల్ మోటార్లుకు, సాధారణ మోటార్లకు చెందిన వైర్లును గుర్తు తెలియని దుండగులు చోరికి పాల్పడ్డారు. దీంతో పంటలు సాగు చేసిన రైతులు లబోదిబో మంటున్నారు. మండల పరిధిలోని నాన్న పాడు గ్రామంలో జరిగిన సంఘటన ఇది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనుకవైపు బజార్ వైపు,రామకృష్ణాపురం మార్గంలో ఉన్న పదాలకు సంబంధించిన విద్యుత్ మోటార్ల కనెక్షన్ వైర్లను దుండగులు అపహరించకపోయారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం ఉదయం పొలాలకు వెళ్లి రైతులకు మోటార్ల వద్ద తీగల కత్తిరించి ఉండటం, స్తంభాల వద్ద నుంచి వైరు లేకపోవడం గమనించి గుర్తు తెలియని వ్యక్తులు కత్తిరించి అపహరించారని రైతులు తెలిపారు.ఒకే రోజు వరుసగా సుమారు పదిమంది రైతులకు చెందిన వైర్లు చోరికి పాల్పడ్డంతో వారు ఆందోళనకు గురవుతున్నారు. చోరికి గురైన వైర్లును కొనుగోలు చేయాలంటే భారమవుతుందని రైతులు వాపోతున్నారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

# బెదిరింపులపై కేసు నమోదు

**మంగళగిరి మేజర్ న్యూస్:** బెదిరించిన కేసులో ఓ వ్యక్తిపై మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయిన ఘటన శనివారం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల మేరకు మంగళగిరి మండలం యర్రబాలెంకు చెందిన లేళ్ళ శివనాగ కోటేశ్వరరావు పాత ట్రాక్టర్లు కొని అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. దీంతో పాటు సోషల్ వర్కర్ విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ క్రమంలో జనవరి 30వ తేదీ మధ్యాహ్నం సమయంలో యర్రబాలెం గ్రామానికి చెందిన యశ్వంత్ సాయికృష్ణ అనే వ్యక్తి ఫోన్ చేసి ఉద్యోగాలు ఇప్పిస్తానని నలుగురి వద్ద డబ్బులు తీసుకున్నావని, అందులో వాటా ఇవ్వాలని బెదిరింపులకు పాల్పడ్డాడు. తిరిగి అదేరోజు సాయంత్రం ఫోన్ చేసి ఒక ఎంపీ సంతకాన్ని ఫోర్జరీ చేసి సిఎం రిలీఫ్ ఫండ్ పెట్టావంటూ దానికి సంబంధించి ఆధారాలు నా దగ్గర ఉన్నాయని. నా వాటా నాకు ఇస్తే వదిలేస్తానంటూ బెదిరించాడు. నాకు ఎటువంటి సంబంధం లేదని చెప్పినా వినలేదు. అదేరోజు రాత్రి 9.30 సమయంలో యర్రబాలెం నుండి శర్మదాబాబ వైపు బైక్పై వెళుతుండగా సాయికృష్ణ బండికి అడ్డుగా వచ్చి నువ్వు తీసుకున్న డబ్బుల్లో నా వాటా నాకు ఇవ్వాలని కదలనివ్వలేదు. బలవంతంగా బండి మీద నుండి కిందకి లాగి పడవేయడంతో అడుగా వెళుతున్న తమకు తెలిసిన వ్యక్తులు రావడంతో అక్కడి నుండి సాయికృష్ణ వెళ్లిపోయాడు. సాయికృష్ణ అనే వ్యక్తి జర్నలిస్టుగా గతంలో పనిచేశాడని. అక్రమంగా అమాయకులను బెదిరించి డబ్బులు తీసుకునేవాడని శివనాగ కోటేశ్వరరావు ఫిర్యాదులో పేర్కొన్నాడు. తగు విచారణ జరిపి జర్నలిస్ట్ పేరుతో డబ్బులు డిమాండ్ చేస్తున్న సాయికృష్ణపై చర్యలు తీసుకోవాలని రూరల్ పోలీస్ స్టేషన్లో శనివారం ఫిర్యాదు చేశాడు. దీనిపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అంబటి వ్యాఖ్యలు శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నాయి



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** వై.యస్.ఆర్.సి.పి గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై చేసిన వ్యాఖలను ఖండిస్తున్నామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. శనివారం నగరంలోని చిల్లీ దాబా సెంటర్ వద్ద అంబటి రాబాబు ముఖ్యమంత్రి పై చేసిన వ్యాఖ్యలను మేయర్ ఖండించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, వై.సి.పి నాయకులు అంబటి రాంబాబు సభ్య సమాజం తలదించుకొనేలా అసభ్య పదజాలంతో ముఖ్యమంత్రిని దూషించడం పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నాయని, కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, ప్రజల శాంతియుత జీవనానికి కృషి చేస్తుంటే, వాటిని విఘాతం కలిగించేలా ఆయన చేసిన వ్యాఖ్యలు బాధాకరమన్నారు. రాజకీయ విమర్శలు చేయదలచుకుంటే పదునైన మాటలతో రాజకీయం చేయవచ్చు కాని, ఇటువంటి అప్రజాస్వామికమైన, అసభ్య పదజాలం వాడి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం తప్పన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రజలు ఎటువంటి సమస్యలు లేకుండా ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నారని, ఇటువంటి తరుణంలో వై.సి.పి నాయకులు అంబటి రాంబాబు అసభ్య పదజాలంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని దూషించడం రాష్ట్ర ప్రజలను రెచ్చగొట్టి, రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నాయని, వాటిని మేము పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు.

# ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రం



**పిడుగురాళ్ల,మేజర్ న్యూస్ :** నామ్ ఎక్స్ప్రెస్ వే లిమిటెడ్, తుమ్మలచెరువు టోల్ ప్లాజా యాజమాన్యం వారు సామాజిక అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా పిడుగురాళ్ల పట్టణం, పిడుగురాళ్ల మండలం యువతి యువకులకు పిడుగురాళ్ల పట్టణంలోని సిరి ప్లాజా నందు ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రమును ప్రారంభిస్తున్నారు. కావున విద్యార్థిని ,విద్యార్థులు ఆసక్తిగల నిరుద్యోగ యువతీ యువకులు, పిడుగురాళ్ల సమీప గ్రామవాసులు ఈ సదవకాశమును వినియోగించుకొనగలరనీ తెలిపారు. శిక్షణా కోర్సులు కంప్యూటర్ బేసిక్స్, ఎం ఎస్ ఎక్స్ ల్ , ఎంఎస్ వర్డ్, ఎమ్మెస్ పవర్ పాయింట్, ద వర్డ్ ఫ్యాడ్/నోట్ ప్యాడ్, కంప్యూటర్ ఆపరేటింగ్ సిస్టం, కంప్యూటర్ సెక్యూరిటీ & ఎథిక్స్ దరఖాస్తు కొరకు 8919763140 నెంబర్ ను సంప్రదించగలరని కోచ్ వెంకట్ తెలిపారు.

# ఘనంగా తెలుగుదేశం యువ నాయకులు మాదాల చైతన్య జన్మదిన వేడుకలు

## నగరంలో పలు చోట్ల సేవా కార్యక్రమాలు





**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** జన చైతన్య ప్రాపర్టీస్ అధినేత తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మాదల చైతన్య జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. మాదల చైతన్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలో టీమ్ మాదల చైతన్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద , పట్టాభిపురంలోని వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. విద్యానగర్ నాల్గవ లైన్ లో నిర్వహించిన మాదల చైతన్య జన్మదిన వేడుకలకు గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని),లిడ్ క్యాప్ కార్పొరేషన్ చైర్మన్, టిడిపి జిల్లా అధ్యక్షు పిల్లి మాణిక్యారావు,జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు బోనపోయిన శ్రీనివాస్, రాజకీయ నాయకులు వ్యాపార వర్తకులు హాజరై చైతన్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీం మాదల చైతన్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్ ను చైతన్య కట్ చేసి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో నిరంతరం ప్రజా సేవ చేస్తున్న మాదల చైతన్య ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో రాజకీయంగా ఉన్నతమైన పదవులు అలంకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మాదల చైతన్య మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా అభిమానులు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లను ఆదర్శంగా తీసుకొని సమాజానికి, ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్నానన్నారు. మాదల జయశ్రీ ట్రస్టు ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు.

# తిరుపతి లడ్డు కల్తీ నిజమని నిర్ధారించిన సిట్: ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



**వినుకొండ మేనేజర్ న్యూస్ :** గుళ్లోకి వెళ్లి వైసిపి దుష్ప్రచారం చేయడం దారుణం జగన్ రాష్ట్ర ప్రజలకి, తిరుపతి వెంకన్నకి క్షమాపణ చెప్పాలి.

లడ్డుపై వైసిపి దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన చీఫ్ విప్ జీవి తిరుమల తిరుపతి లడ్డులో నెయ్యి కల్తీ నిజమని సిట్ నిగ్గు తేల్చి నివేదిక ఇస్తే సమాధానం చెప్పలేని వైసిపి నాయకులు గుళ్ళల్లోకి వెళ్లి తప్పుడు ప్రచారం చేయటం దారుణమని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జిబి ఆంజనేయులు తీవ్రంగా ఖండించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 27వ వార్డు జగ్గా చెట్టు సెంటర్ వద్ద శనివారం నిర్వహించిన పెన్షన్ల పంపిణీలో చీఫ్ విప్ జీవి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీవి మాట్లాడుతూ తిరుపతి లడ్డు ప్రసాదంలో కల్తీ జరిగిందని సిట్ నివేదిక ఇస్తే కోర్టు క్లీన్ చిట్టు ఇచ్చిందని వైసిపి తప్పుడు ప్రచారం చేయటం దుర్మార్గమన్నారు. పాలు లేకుండా కెమికల్స్ తో కల్తీ నెయ్యిని వాడి నాడు వైసీపీ కల్తీ గాళ్లు కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. వై.వి సుబ్బారెడ్డి అకౌంట్లోకి కోట్ల రూపాయల డబ్బు ఎలా వచ్చిందో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి జే బ్రాండ్లతో వందల కోట్లు దోచుకోవటం, ప్రజాధనాన్ని లూటీ చేయటమే కాకుండా ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కూడా కల్తీ నెయ్యితో కోట్లు దోచుకున్న దుర్మార్గులని అన్నారు. శ్రీవారి లడ్డు నెయ్యి కల్తీకి పాల్పడి 2510 కోట్లు దోపిడీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ కి దేశభక్తి, దైవభక్తి లేనే లేదని విమర్శించారు. జగన్ స్వార్థానికి నాసిరకం మద్యం, గంజాయితో వేలాదిమంది అమాయకులు మృతి చెందటం, లక్షలాది మంది ప్రజలు అనారోగ్యానికి గురికావడం జరిగిందని, నాడు జగన్ పాలన అవినీతి అంతిమ లక్ష్యంగా జరిగిందన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమాన్ని మరచి జగన్ లూటీ చేశారని అన్నారు. దేశంలో హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా భక్తుల ఇలవేల్పు అయిన శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంలో కల్తీ కి పాల్పడిన వైసిపి కల్తీ గాళ్లు రాష్ట్ర ప్రజలకు, తిరుపతి వెంకన్నకి క్షమాపణ చెప్పాలని అన్నారు. ఆదివారం వస్తే ఒకరోజు ముందే కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇంటి ముంగటికి వచ్చి పంపిణీ చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న: యాగంటి



**మాచర్ల మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో ఒకరోజు ముందుగానే ఇంటింటికి ఎన్టీఆర్ భరోసా పంపిణీ కార్యక్రమం తెల్లవారంగానే మాచర్ల నియోజకవర్గంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు పాల్గొన్నారు. మాచర్ల పట్టణం లోని వివిధ వార్డులో పెన్షన్ పంపిణీ చేశారు. ఆయన తోపాటు మాజీ వార్డు కౌన్సిలర్లు మంజుల వెంకటేశ్వర్లు గారు,బండ్ల శీను, చందు గౌడ్,పిన్నంశెట్టి కృష్ణ, కూటమి నాయకులు మరియు సచివాలయం ఉద్యోగస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా యాగంటి మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి చంద్రన్న పంపారు మీకు ఒక రోజు ముందుగా పెన్షన్ ఇవ్వమని ప్రతి పింఛనుదారుల్ని చిరునవ్వుతో పలకరించారు.ఇచ్చిన మాట ప్రకారం క్రమం తప్పకుండా 19 నెలల పాలనలో ఒకటవ తేదీ పెన్షన్లను ఇస్తున్న ప్రభుత్వం మా కూటమి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ అధికమిస్తూ ప్రతి అవ్వ ప్రతి తాత చిరునవ్వుతో కూటమి పాలనలో ఆనందంగా ఉండాలన్న మన నేతల సంకల్ప దీక్షతో పెన్షన్లు పంపిణీ చేస్తున్నాం అని వెల్లడించారు.కూటమి ప్రభుత్వం సంపూర్ణ సహకారంతో మన మాచర్ల నియోజకవర్గ ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మార్చుకునేందుకు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అని వెల్లడించారు.. ముఖ్యంగా మాచర్ల పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంగా 10 కోట్లు అభివృద్ధి పనులతో ముందుకు తీసుకు వెళుతున్నాం అని మౌలిక సదుపాయాల కల్పన, ఇంటింటికి కులాయి ఏర్పాటు తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు కృషి చేస్తున్నారు. ఎమ్మెల్యే శ్రీ జూలకంటి బ్రహ్మానందరెడ్డి అని తెలియజేశారు.

అదేవిధంగా నియోజకవర్గంలో కూడా గ్రామ గ్రామాన అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు. అభివృద్ధి ప్రభుత్వాన్ని ఆదరించండి దీవించండి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం జెండాను ఎగరవేదంఅని కూటమి ప్రభుత్వానికి మద్దతు ఇద్దాం అని యాగంటి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబుపై అంబటి దుర్భాషలు వైసిపి దిగజారుడుతనానికి నిదర్శనం

## – గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి జగదీష్ కుమార్

**పెదకాకాని మేజర్ న్యూస్ :** నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, తెలుగుదేశం పార్టీ అధినేతగా సేవలందిస్తున్న ప్రముఖ రాజనీతిజ్ఞుడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం నవ్యాంధ్ర ముఖ్యమంత్రిగా పనిచేస్తూ, హైటెక్ విజన్, ఐటీ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనతో రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తూ. విజన్-2020 వంటి ప్రణాళికలతో ఆధునిక ఆంధ్రప్రదేశ్ రూపశిల్పిగా యావత్ భారతదేశంలో గుర్తింపు తెచ్చుకున్న నారా చంద్రబాబు నాయుడు గురించి మాజీ మంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు అంబటి రాంబాబు అత్యంత అభ్యంతరకరమైన దుర్భాషలు పేలడం వైసిపి దిగజారుడుతనానికి నిదర్శనమని తెలుగుదేశం పార్టీ గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి పడమట జగదీష్ కుమార్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజకీయ యవనికపై చెరగని ముద్ర వేసిన, ఆధునిక ఆంధ్రప్రదేశ్ నిర్మాత, తెలుగుదేశం పార్టీ అధినేత, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంస్కారం ఎన్ని జన్మలెత్తినా వైసీపీ నాయకులకు రాదని ఆయన పేర్కొన్నారు చంద్రబాబు నాయుడు అంటేనే ముందుచూపు అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 1995 నుండి 2004 వరకు సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేసి, హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో ఐటీ హబ్‌గా నిలిపిన ఘనత ఆయనదేనని ఆ రోజు ఆయన వేసిన పునాదులే నేటికీ హైదరాబాద్ అభివృద్ధికి కారణమయ్యాయని తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో నవ్యాంధ్రకు మొదటి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి, రాజధాని అమరావతి నిర్మాణానికి అంకురార్పణ చేశారన్నారు కష్టకాలంలో కూడా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన అనుభవజ్ఞుడు చంద్రబాబు నాయుడు అన్నారు. వ్యవసాయంతో పాటు సాంకేతికత కు ప్రాధాన్యత ఇవ్వాలనేది ఆయన నినాదంగా. 2020 ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుంచాలని ఆయన ఆకాంక్షించారన్నారు కుప్పం నియోజకవర్గం నుండి వరుసగా గెలుస్తూ ప్రజాదరణ పొందిన నాయకుడిగా నిలిచి. 2024 ఎన్నికల్లో భారీ విజయం సాధించి, ప్రజల నమ్మకాన్ని మరోసారి గెలుచు కున్నారన్నారు అలాంటి నాయకుడిపై వైసిపి చిల్లర నాయకులు చేసే పైశాచిక దుర్భాషలు వారి నీతిమాలిన తనానికి నిదర్శనమని అన్నారు చంద్రబాబుపై దుర్భాషలాడిన అంబటి రాంబాబు తప్పనిసరిగా తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందేనని అన్నారు.



# తిరుమల కు సరఫరా చేసే నెయ్యి లో కల్తీ కి పాల్పడి మహా పాపం చేశారు



- 151 నుంచి 11 కు వచ్చిన వీళ్ళ ప్రవర్తన లో మార్పు రాలేదు
- దాచేపల్లి లో ఎన్టీఆర్ భరోసా పెంఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యరపతినేని

**దాచేపల్లి మేజర్ న్యూస్ :** పవిత్రమైన తిరుమల లో లడ్డు కల్తీ కి పాల్పడి వైసిపి నాయకులు మహా పాపం చేశారని పల్నాడు జిల్లా గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ధ్వజమెత్తారు.శనివారం దాచేపల్లి పట్టణం లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ తో పాటు పలు కార్యక్రమాల్లో పాల్గొన్న యరపతినేని శ్రీనివాసరావు అనంతరం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ పై విమర్శలు గుప్పించారు.కలియుగ వైకుంఠం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి సరఫరా చేసే నెయ్యి లో కల్తీ కి పాల్పడి మహా అపచారం చేశారన్నారు.కల్తీ నెయ్యి సరఫరా చేసి సుమారు 250 కోట్ల కుంభకోణం చేశారని యరపతినేని ఆనాటి ప్రభుత్వం, అప్పటి టిటిడి ఛైర్మన్ల పై విమర్శలు సంధించారు. జంతు కొవ్వు కలిసిన నెయ్యి సరఫరా చేసి కోట్లాది మంది వేంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించారన్నారు.ఏళ్ళ తరబడి తిరుమల కు నెయ్యి సరఫరా చేసే అన్ని అనుమతులు స్వచ్ఛంగా ఉన్న డైరీ లకు టెండర్లు ఇవ్వకుండా, నిబంధనలు మార్చి అసలు పాల సరఫరాయే లేని డైరీ కి టెండర్ ఖరారు చేసి కల్తీ కి పాల్పడ్డారని యరపతినేని ఆరోపించారు.దేశం లోనే అత్యుత్తమ దర్యాప్తు సంస్థ సిబిఐ తన చార్జీషీట్ లో అసలు నెయ్యి ఆనవాలు లేదని పేర్కొందని, అలాంటిది అసలు ఎలాంటి కల్తీ లేదని సిట్ తన నివేదికలో పేర్కొందంటూ వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శలు సంధించారు. 151 సీట్ల నుంచి 11 సీట్లు వచ్చి ప్రజలు బుద్ధి చెప్పిన వీళ్ళ వ్యవహార శైలి లో మార్పు రాలేదని యరపతినేని ఎద్దేవా చేశారు. 2019-24 మధ్య వైసిపి వాళ్లు చేసిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావని, గురజాల నియోజకవర్గం లో నలుగురిని హత్య చేసి అనేక మంది తెదేపా కార్యకర్తలపై దాడులు చేసి తీవ్రంగా గాయపరిచారని యరపతినేని ఆరోపించారు.విధ్వంసం చేసిన రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం గాడి లో పెట్టేందుకు విపరీతంగా కష్టపడుతుంటే, ఎంతో అనుభవం ఉన్న నాయకుడు పై అడ్డగోలుగా విమర్శలు చేస్తూ, అభివృద్ధి ని అడ్డుకుంటున్న వీరికి కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరుడు ఖచ్చితంగా వీరిని శిక్షిస్తాడని ఎమ్మెల్యే యరపతినేని తెలిపారు.

## 6వ వార్డు లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

ఉదయం 10 గంటల సమయంలో దాచేపల్లి వచ్చిన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు దాచేపల్లి నగర పంచాయతీ లోని 6వ వార్డు లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు.ఈ క్రమంలో కొందరు వృద్ధాప్యం లో ఉన్న దివ్యాంగులకు ప్రభుత్వం అందించే రూ.6 వేలతో పాటు తన స్వంతంగా రూ.5 వేలు అందించారు.ఈ సందర్భంగా వృద్ధులు,దివ్యాంగులు యరపతినేని ని దేవుడు తో సమానంగా భావించి చేతులు జోడించి నమస్కరించి దణ్ణం పెట్టారు. అనంతరం అదే 6 వ వార్డు లో ఇటీవల అనారోగ్యంతో మరణించిన పార్టీ సీనియర్ నాయకుడు బత్తుల నరసింహారావు గారి రి కుమారుడు పార్టీ నాయకులు బత్తుల రాంబాబు కుటుంబం తో పాటు బంధువులు వేముల కృష్ణ లను పరామర్శించారు.ఈ కార్యక్రమాల్లో ఆయన వెంట గురజాల మార్కెట్ కమిటీ ఛైర్మన్ బెల్లంకొండ భారతి బద్రీ, మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి నారాయణ, సొసైటీ అధ్యక్షులు తంగెళ్ల శ్రీనివాసరావు,తంగెడ మేజర్ డిసి ఛైర్మన్ పగడాల భాస్కరరావు, పార్టీ సీనియర్ నాయకులు తోట వెంకటేశ్వర్లు, నర్రా పుల్లయ్య, అక్కినపల్లి బాలయ్య,వేముల తిరుమల కుమార్, మునగా నిమ్మయ్య, షేక్ వలి, గోళ్ళ నారాయణ, కోరిమెళ్ళ సైదయ్య, యూత్ నాయకులు కోట సాయన్న, తోట వెంకట్రామయ్య,టంటం శ్రీనివాసరావు,చిలుముల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# నక్షా సర్వేకు ప్రజలు సహకరించాలి



**మంగళగిరి, మేజర్ న్యూస్:** నేషనల్ జియో స్పెషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హాబిటేషన్స్ (నక్షా) సర్వేకు నగర ప్రజలు సహకరించాలని నగర పాలక సంస్థ కమిషనర్ అలీమ్ బాషా కోరారు. శనివారం నగర పాలక సంస్థ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నక్షా సర్వేపై సచివాలయ అడ్మిన్లు, పంచాయతీ సెక్రటరీలు ,వార్డు ఎనిమిటీలు, ఇంజనీరింగ్ కార్యదర్శులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ అలీమ్ బాషా మాట్లాడుతూ... నక్షా సర్వే కార్యక్రమం భారత ప్రభుత్వ గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ, డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాండ్ రిసోర్సెస్ ద్వారా ఒక పైలట్ ప్రాజెక్టు అన్నారు. పట్టణ భూ రికార్డులను ఆధునికరించడమే లక్ష్యంగా ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన నక్ష సర్వే ఎంపిక చేసిన పది నగరపాలక సంస్థల్లో మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కూడా ఒకటన్నారు. నక్ష సర్వే తో నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తుల వివాదాలకు అవకాశం ఉండబోదని, భూ రికార్డుల డిజిటలైజేషన్తో ఇకపై భూ రికార్డులు పారదర్శకంగా అందరికీ అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో ముందుగా ప్రభుత్వ భూముల సర్వే చేపట్టడం జరిగిందన్నారు. నగర ప్రజలు నక్ష సర్వే పై అపోహలు పెట్టుకోవద్దని, ఆస్తులు పక్కాగా డిజిటలైజేషన్ చేసేందుకే ఈ సర్వే జరుగుతుందన్నారు. ఎటువంటి అవకతవకలు లేకుండా నక్షా సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ శకుంతల, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ తో ఆటో పలువురు అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

– నగర పాలక సంస్థ కమిషనర్ అలీమ్ బాషా

# చేతివృత్తిదారులకు వెల్డింగ్ మిషన్లు అందజేత

## మంత్రి లోకేష్ కు ధన్యవాదాలు తెలిపిన లబ్ధిదారులు



**మంగళగిరి మేజర్ న్యూస్ :** రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ ఆర్థిక సహకారంతో నగరంలోని ఐదుగురు చేతివృత్తిదారులకు వెల్డింగ్ మిషన్లు అందజేశారు. ఈ మేరకు పాత బస్టాండ్ సెంటర్ ఆర్ ఆర్ టవర్స్ వద్ద శనివారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఐదుగురు లబ్ధిదారులు టిడిపి స్థానిక నాయకుల ద్వారా వెల్డింగ్ మిషన్లు అందజేయించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు పఠాన్ ఇర్ఫాన్, బిగ్ బిలాల్, షేక్ జబీద్, షేక్ రఫీ, షేక్ మహబూబ్ సుభానీలు మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ మాట్లాడుతూ... మంత్రి నారా లోకేష్ ఆర్థిక సహకారంతో నియోజకవర్గంలో వివిధ సంక్షేమ కార్యక్రమాలు అమలు అవుతున్నాయని తెలిపారు. ప్రతిపక్షంలోనూ మంగళగిరి నియోజకవర్గంలో 27 రకాల సంక్షేమ పథకాలను అమలు చేసిన యువనేత నారా లోకేష్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా మంగళగిరి నియోజకవర్గంలో సొంత నిధులతో సంక్షేమ పథకాలను కొనసాగిస్తుండడం విశేషమని రియాజ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షురాలు వాసా పద్మ, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, నాయకులు సైనాధం శ్రీనివాసరావు, షేక్ అమీర్, సయ్యద్ ఖలీల్, గంజి లక్ష్మయ్య, షేక్ అన్వర్,షేక్ షౌకత్, పినపాల ప్రభాకర్, కొట్రు రవికుమార్, షేక్ ఫిరోజ్, కొల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీల తొలగింపుపై ఉద్రిక్తత పోలీసుల తీరుపై నిరసన



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణంలోకి వినుకొండ మాజీ శాసనసభ్యులు బ్రహ్మనాయుడు ని రానివ్వకుండా పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఫ్లెక్సీలను మీరు తొలగిస్తారా లేక మేమే తొలగించాలా అంటూ పోలీసులు తీరుపై బొల్లా ప్రశ్నించడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తమైంది. దీంతో చేసేదేమీ లేక, మున్సిపల్ అధికారుల ద్వారా ఫ్లెక్సీలను తొలగిస్తామని పోలీసులు హామీ ఇచ్చారు. అయితే మా ముందే వెంటనే ఫ్లెక్సీలు తొలగించాలి, లేకపోతే ఆందోళన విరమించేది లేదు అంటూ నిరసనకారులు పోలీసులకు స్పష్టంగా తెలియజేశారు.పోలీసుల మాటపై నమ్మకం లేదని చెబుతూ, నరసరావుపేట డిఎస్పీ హనుమంతరావుతో మాట్లాడాలని బొల్లా బ్రహ్మనాయుడు కోరగా, పోలీసులు డిఎస్పీతో ఫోన్‌లో మాట్లాడించారు. ఈ సందర్భంగా డిఎస్పీ ఆందోళన విరమించాలని, లేకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.దీనికి ప్రతిస్పందనగా మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండి. మేము దేనికైనా సిద్ధమే. అవసరమైతే అరెస్టు చేయండి. కానీ ఫ్లెక్సీలు మాత్రం తప్పనిసరిగా తొలగించాలి" అంటూ డిఎస్పీతో కూడా బొల్లా బ్రహ్మనాయుడు గట్టిగా మాట్లాడారు.ఎంతసేపటికీ పోలీసులు ర్యాలీని ముందుకు కదలనివ్వకపోవడంతో, కూటమి నాయకులు పోలీసుల తీరుకు వ్యతిరేకంగా వెంకటేశ్వర స్వామి విగ్రహం వద్ద రోడ్డుపైనే పాలాభిషేకం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అందరికీ సద్బుద్ధి ప్రసాదించాలని భగవంతుణ్ని ప్రార్థించారు.

# అంబటి పై పెదకాకాని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అసభ్య పదజాలాలతో దూషించిన వైస్సార్సీపీ పార్టీ నాయకుడు అంబటి రాంబాబు పై పెదకాకాని పోలీస్ స్టేషన్ లో పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వలివేటి మురళీకృష్ణ ఆధ్వర్యంలో కూటమి నాయకులతో కలిసి తెలుగు తమ్ముళ్లు కేసు నమోదు చేయవలసిందిగా పిర్యాదు ఇచ్చారు అనంతరం పెదకాకాని మెయిన్ సెంటర్ లో అంబటి రాంబాబు దిష్టిబొమ్మను తగలబెట్టినారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మోహిన్ అహ్మద్ గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి పడమట జగదీష్ కుమార్ పెదకాకాని మండల పరిషత్ అధ్యక్షురాలు దొడ్డక శిరీష గుంటూరు మిర్చి యార్డ్ మాజీ డైరెక్టర్ దర్శి వెంకటేశ్వరరావు శివాలయం పాలకమండలి మాజీ చైర్మన్ దర్శి భాస్కరరావు ఉప్పలపాడు గ్రామ ఉపసర్పంచ్ బూసి బాబు తక్కెలపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సంపత్ శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి మాజీ చైర్మన్ ఆలపాటి సత్యనారాయణ పాతూరు జంక్షన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పుప్పాల సాంబయ్య శివాలయం ట్రస్ట్ బోర్డ్ మాజీ సభ్యులు గద్దం శ్రీనివాసరావు నంబూరు టిడిపి సీనియర్ నాయకులు కోసం బ్రహ్మారెడ్డి జొన్నల మురళీకృష్ణారెడ్డి జయరామిరెడ్డి ఆత్మకూరి వెంకటేశ్వర్లు లింగంగుంట సాల్మన్ రాజు ఆలపాటి ఉమామహేశ్వరరావు రాజు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పాల్తొని రాము సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కోసూరి పూర్ణచంద్రరావు డాక్టర్ శివాజీ మండలంలోని కూటమి పార్టీ నాయకులు, ఎంపీటీసీలు,సర్పంచ్ లు, వార్డు మెంబర్లు, పార్టీ అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# తుమ్మలకు సన్మానం



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మేదర విభాగం అధ్యక్షులు గా నియమితులైన తుమ్మల వెంకటేశ్వరరావు ను ఆ పార్టీ పట్టణ బీసీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమం లో వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పదవిని సత్తెనపల్లి కి కేటాయించడం పట్ల పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకానికి సహకరించిన నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సుదీర్ భార్గవ రెడ్డికి తుమ్మల కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు (బుల్లోడు ), లోక మాధవ, బండి మల్లికార్జున్ రెడ్డి, గంట ఏసుబాబు, గుజ్జర్లపూడి సతీష్, వల్లెం నరసింహారావు, ఉల్లంగుల ప్రసాద్ బాబు, మందడపు శివ సాయి, బొమ్మన బోయిన శ్రీనివాస్, మన్యం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని ఘనంగా సత్కరించారు.

## గురజాల జిఐసి కాలనీలో పౌర హక్కుల దినోత్సవం



**గురజాల మేజర్ న్యూస్ :** పోరహక్కుల దినోత్సవం లో బాగంగా ప్రతి నెల 31 వ తారీఖు న జరుగుతుంది ఈ రోజున గురజాల గ్రామంలోని ౦ఒ కాలనీ నిర్వహించడం జరిగింది, పోరాహక్కుల పై అవగాహనా కల్పిస్తూ, ఏమైనా సమస్యలు ఉన్నా ప్రభుత్వం యంత్రంగం త్వరితగతినా పరిష్కారం చేస్తామని తెలియపరచడమైనది ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో దుర్గేష్ గ్రామ పెద్దలు ప్రజలు విఆర్వోలు వార్డెన్స్ పోలీసువారి సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దీవెనలు ప్రజలపై మెండుగా ఉండాలి- టిటిడి మెంబర్ జంగా



**మాచవరం, మేజర్ న్యూస్ :** శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దీవెనలు ప్రజలపై మెండుగా ఉండాలని టిటిడి పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలోని మొర్జంపాడు తీర్మాలకు ప్రత్యేకత ఉందని ఆయన అన్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి 70వ కళ్యాణ మహోత్సవాని పురస్కరించుకొని మొర్జంపాడులోని రాష్ట్రస్థాయి ఎడ్ల బల ప్రదర్శన జూనియర్ విభాగం పోటీలను ఆయన ప్రారంభించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో యలగాల నరసింహారావు, గడిపూడి సైదయ్య, దున్నా చెన్నై చౌదరి, జిలుగు వెంకట నరసింహారెడ్డి, మద్దు ప్రసాద్, రాంబాబు, గడిపూడి శ్రీకాంత్, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారం చేసిన వారికి తగిన బుద్ధి రావాలి

### - వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన సమన్వయకర్త డాక్టర్ గజ్జల.



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** స్వామివారి ప్రసాదమైన లడ్డులో కల్తీ జరిగిందని అసత్య ప్రచారం చేసిన వారికి దేవుడు తగిన బుద్ధి చెప్పాలని వైయస్సార్సీపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి అన్నారు.శనివారం పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డు వరద గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ భార్గవ రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,చేసిన ప్రచారంలో వాస్తవం లేదని సిట్ విచారణ చార్జ్ షీటును సుప్రీంకోర్టుకి సమర్పించిన నివేదికలో లడ్డు ప్రసాదంలో ఎలాంటి కల్తీ జరగలేదని తేలిందాన్నారు. కలియుగ దైవం వెంకటేశ్వరుని భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా లడ్డు ప్రసాదంలో కల్తీ జరిగిందని చంద్రబాబు, పవన్ కళ్యాణ్, పచ్చ మీడియా పదేపదే ప్రచారం చేశారని ఆ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం వల్ల నాడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో తిరుమల లడ్డు ప్రసాదంలో ఎలాంటి కల్తీ జరగలేదని సిట్ నివేదిక స్పష్టం చేసిందన్నారు. తప్పుడు ప్రచారం చేసిన వారినీ ఆ దేవదేవుడు శిక్షిస్తారని నమ్ముతున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న - శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు



**పిడుగురాళ్ల ,మేజర్ న్యూస్:** పట్టణంలోని 8వ వార్డు నందు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు, వికలాంగులకు వివిధ రకాల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగినది. గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు మొదటగా పింఛన్లు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం కోటమి నాయకులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఎన్డీఏ ప్రభుత్వం నాయకత్వంలో నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా 2024 జూన్ లో అధికారంలోకి వచ్చినా ఏప్రిల్ నుండి 4 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వటం జరుగుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం 3 వేల రూపాయలు ఇస్తానని సంవత్సరానికి రూ.1000 లు. పెంచుకుంటూ మూడు సంవత్సరాలు పట్టిందన్నారు. ఇది పేదల కోసం ఉన్న ప్రభుత్వం, ప్రజల ప్రభుత్వం, భారతదేశంలో ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా మన తెలుగుదేశం ప్రభుత్వం రూ. 4 వేల రూపాయల పింఛన్లు ఇస్తుందని శాసనసభ్యులు శ్రీనివాసరావు ప్రజానీకానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఇరువురి శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు పిల్లి చెన్నారావు, తెలుగుదేశం పార్టీ పిడుగురాళ్ల రూరల్ అధ్యక్షుడు గండికోట వెంకటేశ్వర్లు, ముస్లిం మైనార్టీ నాయకుడు బాబావలి, జొన్నలగడ్డ శ్రీను, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆసక్తికరంగా ఎడ్ల బల ప్రదర్శన పోటీలు సేద్య విభాగంలో వేటపాలెం ఎడ్ల జత ఫస్ట్



**మాచవరం , మేజర్ న్యూస్:** మాచవరం మండలంలోని మొర్జంపాడు గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి 71 కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు శనివారం సేద్య విభాగంలో జరిగాయి. 10 జతలు పాల్గొనటం జరిగింది. బాపట్ల జిల్లా చుండూరు మండలం వేటపాలెం గ్రామానికి చెందిన అత్తోట శిరీష చౌదరి, రామకృష్ణ చౌదరి ఎడ్ల జత 5001.5 అడుగుల దూరాన్ని లాగి ప్రథమ స్థానంలో నిలిచింది. గుంటూరు జిల్లా కాకుమాను మండలం కొండవారిపాలెం గ్రామానికి చెందిన లక్ష్మీ దీక్షిత చౌదరి ఎడ్ల జత 4800 అడుగుల దూరాన్ని లాగి ద్వితీయ స్థానంలో నిలిచింది.. కృష్ణాజిల్లా విజయవాడ సరిపూడి శాఖమూరి వెదురుపల్లి శ్రీనివాసరావు పవన కుమార్ ఎడ్ల జత 42 41 అడుగుల దూరాన్ని లాగి 4వ స్థానంలో నిలిచింది. గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన ఎల్లం సాంబశివరావు జప్పలపూడి వీర ప్రతాప చౌదరి ఎడ్ల జత 40007.5 అడుగుల దూరాన్ని లాగి ఐదో స్థానంలో నిలిచింది. గుంటూరు జిల్లా కొల్లిపర మండలం కొల్లిపర గ్రామానికి చెందిన మాధవరెడ్డి ఎడ్ల జత, గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం తోటవారిపాలెం గ్రామానికి చెందిన ఆర్ రత్తయ్య చౌదరి ఎడ్ల జతలు 6,7, స్థానాలను సమయుక్తంగా నిలిచాయి. వీటికి ఆరో స్థానం ఏడో స్థానం బహుమతులను శ్రీ లక్ష్మీనరసింహస్వామి సేవా సంఘం కమిటీ సభ్యులు అందజేశారు. వరుసగా రూ 50వేలు, రూ 40వేలు, రూ 30వేలు, రూ 20వేలు, రూ 15వేలు, రూ10వేలు, రూ 8వేలు నగదు తో పాటు షీల్డ్ లను శ్రీ లక్ష్మీనరసింహస్వామి సేవా సంఘం కమిటీ సభ్యులు అందజేశారు. న్యాయమేతలగా దుర్గి కి చెందిన దుగ్గి శ్రీనివాసరావు వ్యవహరించారు. ఎడ్ల బలప్రదర్శన పోటీలకి వచ్చిన ఎడ్ల జత రైతులకు ఉచిత భోజనం అందజేశారు.

# నూతన భవంతిలో

## తొలి మున్సిపల్ కార్యవర్గ సమావేశం



**పిడుగురాళ్ల,మేజర్ న్యూస్:** 2026 కొత్త సంవత్సరం పిడుగురాళ్ల నూతన మున్సిపల్ భవనం తొలి సమావేశంలో చిన్నపాటి రసాభాస జరిగింది. ముందుగా కౌన్సిల్ హాలులో ఆ కొద్ది సమయంలోనే కొంతమంది కౌన్సిలర్లు మైకుల ముందు నిలబడి సెల్ఫీలు దిగుతూ.. సంతోషంతో సేద తీరారు, అనంతరం జరిగిన తొలి సమావేశంలో ఒక సభ్యుడు తను రాజీనామా చేస్తూ.. మిగతా 33 మంది సభ్యులను రాజీనామా చేయమనటంతో సభలో గందరగోళం నెలకొంది, అనంతరం చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు మాట్లాడుతూ.. ఆ సభ్యుడు అలా మాట్లాడటం సమంజసం కాదని, చైర్మన్ సుబ్బారావు ఆగ్రహం వెలిబుచ్చారు. తను రాజీనామా చేయటం తన వ్యక్తిగత విషయం, సభా అధ్యక్షుడు చైర్మన్ అయిన నన్ను, తనతో పాటు మిగతా సభ్యులను కూడా రాజీనామా చేయమనటం సరైన పద్ధతి కాదన్నారు. ముందుగా 2025, 26 సంవత్సరం గాను, మునిసిపల్ అధికారి ఎజెండా చదువి వినిపిస్తున్న సమయంలో, ఒక సభ్యుడు లేచి,తన వ్యక్తిగత విషయాలతో గత ప్రభుత్వంలో చేసిన కార్యక్రమాలు గురించి తెలియపరుస్తూ చైర్మన్ ని మిగతా సభ్యులను ఉద్దేశించి, రాజీనామా చేయమనటంతో వివాదం మొదలుకొని, చివరకు రాజీనామా చేసిన వ్యక్తి (కో ఆప్షన్ మెంబర్) సభ నుండి వెళ్లిపోవడంతో సభ సద్దుమణిగింది. సభ్యుడు తమ వ్యక్తిగత విషయం తెరమీదకి తీసుకువచ్చి, చర్చ జరగకుండా ఎంతో విలువైన సమయాన్ని అడ్డుకోవటం కొంత నిరాశపరిచినా పట్టణ ప్రజల సంక్షేమం అభివృద్ధి, ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు మునిసిపల్ చైర్మన్ కొత్త వెంకట చిన్న సుబ్బారావు, పిడుగురాళ్ల మున్సిపాలిటీలో వేడెక్కిన బడ్జెట్ సమావేశం, కాసు మహేష్ రెడ్డి భిక్షతో చైర్మన్ అయ్యారు అంటూ కోఆప్షన్ నెంబర్ శెట్టిపల్లి పూర్ణచంద్రరావు, పూర్ణ మాటలకు ఫైర్ అయిన చైర్మన్ సుబ్బారావు, బడ్జెట్ అంచాలు పూర్తయిన అనంతరం కో ఆప్షన్ నెంబర్ పూర్ణచందర్రావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి దయా దక్షిణ్యాలతో మున్సిపల్ కౌన్సిలర్లుగా ఎన్నిక కాబడ్డం కావున నేడు రాష్ట్రంలో కల్తీ నెయ్యి మహా పాపం అంటూ ఫ్లెక్సీలు వేసి తమ నాయకుడిని కించపరుస్తూ చూడడమే కాక



వైసీపీ హయాంలో మున్సిపల్ కార్యాలయం మంజూరు చేసిన కాసు మహేష్ రెడ్డి శిలాఫలకాన్ని తొలగించడంపై దామో అవమానకరంగా భావిస్తున్నాం కనుక అందరూ కలిసి రాజీనామా చేయాలంటూ పిలుపునివ్వటంతో సభరాస బసగా మారిన కౌన్సిల్ మీటింగ్.. ఎవరి దయతో నేను ఇక్కడ చైర్మన్గా లేనట్టు గత ప్రభుత్వంలో చైర్మన్ ను ఒక దిష్టిబొమ్మలాగా ఉంచి ఏ విధంగా అవమానపరిచారో వైసీపీ కౌన్సిలర్లు మరిచిపోయారా అంటూ నిప్పులు చెరిగిన చైర్మన్ సుబ్బారావు, మున్సిపల్ కార్యాలయం తెలుగుదేశం పార్టీ హయాంలోనే మంజూర అయిందని గుత్తెరది మాట్లాడాలన్నారు చైర్మన్ సుబ్బారావు, గతంలో ఎరపతినేని శిలాఫలకాలను తీసినప్పుడు వారికి బాధ కలగలేదా అంటూ అప్పుడు మీరు చేసినప్పుడు అది తప్పు కానిది ఈ రోజు ఎలా తప్పు అవుతుందని ప్రశ్నించారు చైర్మన్, అయినప్పటికీ తాను సొంత సర్వ తీసుకుని కాసు మహేష్ రెడ్డి శిలాఫలకాన్ని పెడదామని ముందుగా హామీ ఇచ్చినప్పటికీ కోఆప్షన్ నెంబరు నోరు జారటం పై ఆగ్రహం వ్యక్తం చేసిన చైర్మన్ సుబ్బారావు, కౌన్సిల్ మీటింగ్ సమయంలో రాజకీయ వ్యక్తిగత రసాభాసాలు మాట్లాడకూడదనే విషయం తెలిసి కో ఆప్షన్ సభ్యుడు మిడిమిడి జ్ఞానంతో మాట్లాడటం సంస్కారం కాదన్నారు. తాను నిజాయితీగా పనులు చేస్తానని ఎవరు మాటలు పడేందుకు సిద్ధంగా లేనన్నారు సుబ్బారావు, వైసీపీ లో చైర్మన్ గా ఉన్న తనని ఎన్నోసార్లు చిన్న బుచ్చి గౌరవం లేకుండా మాట్లాడినా సహించానన్నారు. తనని ఓ బొమ్మలా ఆడుకున్న వైసీపీ కౌన్సిలర్లు అందరూ ఈరోజు నా గురించి మాట్లాడే హక్కు లేదన్నారు చైర్మన్ సుబ్బారావు, వైసీపీ కౌన్సిలర్ అప్పిరెడ్డి మాట్లాడుతూ.. కో ఆప్షన్ నెంబరు ఆవేశంలో ఆ విధంగా మాట్లాడకూడదని, అయినప్పటికీ మున్సిపల్ కార్యాలయం అభివృద్ధి పనులన్నీ మేము చేస్తే టీడీపీ చేసిందని అనటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గతంలో ఏం జరిగినా ఆనాడు నోరు మెదపని మీరు ఈరోజు టీడీపీ లోకి వలసవెళ్లి ఆవేశంతో మాట్లాడటం వెనుక ఆంతర్యం ఏమిటో మాకు తెలియటం లేదని అప్పిరెడ్డి వెల్లడించారు. బడ్జెట్ సమావేశంలో శిలాఫలకం గురించి తమకు జరిగిన అన్యాయం చెప్పుకుంటుంటే నోరు నోకేయటం సబబు కాదని సమావేశం మధ్యలోనే తిరిగి వెళ్ళిన వైసీపీ కౌన్సిలర్లు.